RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 271 గురువారం 01 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## రేవంత్ రెడ్డివి

# చిల్లర రాజకీయాలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం
- బసవేశ్వరుడి జయంతిని,పదో తరగతి ఫలితాల విడుదలను కూడా తన రాజకీయ అవసరానికి వాడుకున్నారు
- కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని మరోసారి రుజువు చేసిండు రేవంత్ రెడ్డి



సీఎం రేవంత్ రెడ్డి మరీ చిల్లర రాజకీయాలకు దిగాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎంత దిగజారాడంటే, బసవేశ్వరుడి జయంతిని కూడా చిల్లర రాజకీయాల కోసం వాడుకున్నాడని మండిపడ్డారు. పదో తరగతి ఫలితాల విడుదలను కూడా తన రాజకీయ అవసరానికి వాడుకున్నాడని, పది గంటలకు విడుదల చేయాల్సిన ఫలితాలను, రెండు సార్లు సమయం మార్చి - మిగతా 2 లో

# తెలంగాణ నూతన సీఎస్‌గా

## బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు



- గతంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేశారు
- కాగా రామకృష్ణారావు వచ్చే ఆగష్టులో పదవీ విరమణ
- ఇక ఇదివరకు సీఎస్ గా బాధ్యతలు నిర్వహించిన శాంతి కుమారికి మరో కీలక బాధ్యతలు

తెలంగాణ నూతన సీఎస్ గా కే.రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. శాంతికుమారి నేడు పదవీ విరమణ చేశారు. దీంతో సీఎస్ గా రామకృష్ణారావు బాధ్యతలు చేపట్టారు. 1991 బ్యాచ్ కు చెందిన రామకృష్ణారావు గతంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. సుధీర్ఘకాలం ఆర్థిక శాఖలో పనిచేసిన అనుభవం దృష్ట్యా ఆయనను సీఎస్ గా సీఎం రేవంత్ రెడ్డి నియమించినట్టు - మిగతా 2 లో

## తెలంగాణలో పదోతరగతి వార్షిక ఫలితాలు విడుదల



- మహబూబాబాద్ టాప్ వికారాబాద్ లాస్ట్
- రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలు విడుదల
- జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

# 'మా అమరావతి'

- గర్వంగా చెప్పుకునేలా రాజధాని నిర్మిస్తాం
- పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, బూత్‌స్థాయి నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అమరావతిలో మూడేళ్లుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడి
- పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి
- ముఖ్యమంత్రి చంద్రబాబు



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చన్నారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టన్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు.తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, - మిగతా 2 లో

# జనాభా లెక్కింపులో కులగణన

- కేంద్రం కీలక నిర్ణయం వచ్చే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర కేబినేట్ నిర్ణయం
- కులగణన విషయంలో కాంగ్రెస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం
- కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



దేశంలో కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భేటీ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన విషయంలో కాంగ్రెస్ వైఖరిపై - మిగతా 2 లో

# కార్యకర్తలారా.. కదలి రండి



- రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి రావాలి..
- సీఎం చంద్రబాబు పిలుపు
- టీడీపీ నేతలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్
- టీడీపీ శ్రేణులతో పాటు జనసేన, బీజేపీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్రంలోని టీడీపీ శ్రేణులతో పాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు కదలిరావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని టీడీపీ శ్రేణులతో పాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు కదలిరావాలన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పాం.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని - మిగతా 2 లో

## ఏపితో సహా మూడు రాష్ట్రాలలో మోడీ పర్యటన



- మహారాష్ట్ర , కేరళ , ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటన
- కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం
- అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన

## కమిటీ వేస్తే ప్రభుత్వానికి భయమెందుకు?



- అమరావతిపై కాంగ్రెస్ పార్టీ కమిటీ వేస్తే ప్రభుత్వానికి భయమెందుకు?
- వైఎస్ షర్మిలను గృహ నిర్బంధం చేసిన పోలీసులు
- మోదీ శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెంలో పర్యటిస్తానని ప్రకటన
- అప్రమత్తమై షర్మిలను అడ్డుకున్న పోలీసులు

## మొదటిపేజీ తరువాయి

# ఎపితో సహా మూడు రాష్ట్రాలలో మోడీ పర్యటన



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1, 2 తేదీల్లో మహారాష్ట్ర , కేరళ , ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

# కమిటీ వేస్తే ప్రభుత్వానికి భయమెందుకు?




ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను ఇవాళ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన నేపథ్యంలో ఉద్దండరాయునిపాలెంలో 2015లో ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతంలో పర్యటిస్తానని ప్రకటించారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు షర్మిలను విజయవాడలోని ఇంట్లో హౌస్ అరెస్ట్ చేశారు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.తనను ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారో చెప్పాలంటూ పోలీసులతో షర్మిల వాగ్వాదానికి దిగారు. తనను వెళ్లనివ్వాలంటూ ముందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడ పార్టీ కార్యాలయానికి ఆమె వెళ్లారు. ఏదైనా సమావేశాలకు ప్లాన్ చేస్తే హౌస్ అరెస్ట్ చేస్తారా అని షర్మిల ప్రశ్నించారు. ఇదే కూటమి వైఖరా? అని అన్నారు. రాజధాని అమరావతిపై కాంగ్రెస్ పార్టీ కమిటీ వేస్తే కూటమి ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని? తెలిపారు. ఇది చాలా అన్యాయమని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు



సమాచారం. కాగా రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు.ఇక ఇదివరకు సీఎస్ గా బాధ్యతలు నిర్వహించిన శాంతి కుమారికి మరో కీలక బాధ్యతలు అప్పజెప్పింది ప్రభుత్వం. డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల విభాగం వైస్ ఛైర్మన్ గాను, ఎంసీఆర్హెచ్ఆర్డీ జనరల్ డైరెక్టర్ గాను బాధ్యతలు కట్టబెట్టింది.

# జనాభా లెక్కింపులో కులగణన

### మొదటిపేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనను ఆ పార్టీ రాజకీయంగా వాడుకున్నట్లు విమర్శలు చేశారు."కులగణను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. 2010లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో కులగణనను కేబినెట్ పరిశీలిస్తుందని చెప్పారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీని సైతం నియమించారు. చాలా రాజకీయ పార్టీలు ఇందుకు మద్దతు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ, ఇండి కూటమి కులగణను కేవలం రాజకీయాల కోసమే వాడుకుంటాయి. కొన్ని రాష్ట్రాలు ఈ సర్వేలు బాగా చేశాయి. కానీ, మరికొన్ని రాష్ట్రాలు అటువంటి సర్వేలను పారదర్శకత లేకుండా కేవలం రాజకీయ కోణంలో మాత్రమే చేపట్టాయి. ఈ సర్వే వల్ల సమాజంలో చాలా అనుమానాలు రేకెత్తాయి."కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ కరోనా కారణంగా వాయిదా పడింది.దేశంలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మేఘాలయ, అసోం జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. 22 వేల 846 కోట్ల రూపాయలతో షిల్లాంగ్ నుంచి సిల్చార్ వరకు హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. క్వింటా చెరకుకు అదనంగా 15 రూపాయలను చెల్లించాలని



నిర్ణయించినట్లు చెప్పారు. క్వింటా చెరకుకు 355 రూపాయలు మద్దతు ధర చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించిందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

# కార్యకర్తలారా.. కదలి రండి

### మొదటిపేజీ తరువాయి

93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని అన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయని, ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాంమని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామన్నారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ రూ.5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని అన్నారు.విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా రూ.కోటి, రూ.50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. వైసీపీ నేతలు చేయని తప్పులు ఎవరూ చేయలేదు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్...



ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని ఆరోపించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించాం. రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని తెలిపారు. కానీ గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందన్నారు.కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని అన్నారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యాను. పార్టీకి కార్యకర్తలే మూల స్థంబాలని ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి అవకాశం లేదన్నారు. ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో...కార్యకర్తలకు కూడా అంతే ఇస్తాఅని తెలిపారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందాం. ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు.

# రేవంత్ రెడ్డివి చిల్లర రాజకీయాలు



### మొదటిపేజీ తరువాయి

చివరకు రెండున్నరకు విడుదల చేసి పిల్లల జీవితాలతో ఆడుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల మెదళ్లలో విషం నింపుతున్న ముఖ్యమంత్రి ఎక్కడా ఉండడని, రజతోత్సవ సభను చూసినప్పటి నుంచి రేవంత్‌కు నిద్ర పట్టడం లేదని.. కళ్లలో, కడుపులో పెట్టుకున్న విషాన్ని ఆపుకోలేక బయట కక్కిండని అన్నారు.కేసీఆర్ గురించి అవే చిల్లర మాటలు మాట్లాడి, కుక్క తోక వంకరే అని మరోసారి రుజువు చేసిండు రేవంత్ రెడ్డి కేసీఆర్ అన్నట్లు కాంగ్రెస్ ముమ్మాటికీ తెలంగాణకు విలనే అని పేర్కొన్నారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు, ఉద్యమం చేసి, రాష్ట్రం ఇచ్చే అనివార్య పరిస్థితిని కాంగ్రెస్ కు కల్పించి, కేంద్రం మెడలు వంచి సాధించిండు కేసీఆర్ అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఎందుకు రావడం లేదని నువ్వే అంటున్నావు, మరోవైపు ప్రజలకు కష్టాలు లేవు, మాది ప్రజా పాలన అంటున్నావు రేవంత్ కు జపాన్ వెళ్లి వచ్చి మైండ్ పాడైనట్లుంది లేకుంటే రజతోత్సవ సభకు వచ్చిన జనాన్ని చూసి మైండ్ బ్లాంక్ అయినట్లుందన్నారు. ఏ పథకం ఆగిపోయిందో చెప్పాలి అంటున్నడు... కేసీఆర్ కిట్టు ఆగిపోలేదా, దళిత బంధు ఆగిపోలేదా, బీసీ బంధు ఆగిపోలేదా, గొర్రెల పంపిణీ ఆగిపోలేదా, రెండు నెలల పింఛన్లు ఆగలేదా, డబుల్ బెడ్ రూం ఇళ్లులు ఆగలేదా, స్కాలర్ షిప్స్ ఆగలేదా, ఫీజు రీయింబర్స్ మెంట్ ఆగలేదా అని హరీష్ రావు ప్రశ్నించారు.మీ 15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా అంటూ.. ఆరు గ్యారెంటీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు 2500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, 15వేల రైతు భరోసా ఏమైంది అని నిలదీశారు. "నీ సవాల్ ను నేను స్వీకరిస్తున్నా రేవంత్ రెడ్డి.. నువ్వు అన్నట్లు కాళేశ్వరం మీద చర్చ పెడుదామా? రుణమాఫీ మీద పెడుదామా? రైతు బంధు మీద పెడుదామా? నీ బోగస్ 60వేల ఉద్యోగాల మీద పెడుదామా, కులగణన మీద పెడుదామా? దేని మీదైనా చర్చకు సిద్దం, ప్లేస్, టైం నువ్వే చెప్పు" అని హరీష్ రావు ప్రతి సవాల్ విసిరారు.

# 'మా అమరావతి'

### మొదటిపేజీ తరువాయి

అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలోకు సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోదీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు.పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి: గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు.హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర చెరగనిది: రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్-2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు.99 పైసలకే ఇచ్చామనేది తప్పుడు ప్రచారం: రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయననారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో ఎప్పుడూ తప్పుడు వార్తలే రాస్తారని, వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటి లోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు.ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలి: కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం బాధాకరమని నేతలతో సీఎం చంద్రబాబు అన్నారు. ఘటన స్థలానికి వెళ్దామంటే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు చెప్పడంతో అమరావతి నుంచే సమీక్షించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను మంత్రులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారన్న ముఖ్యమంత్రి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. ఉదయం నుంచి తాను ఇతర కార్యక్రమాలు రద్దు చేసుకుని ఘటన తదనంతర పరిస్థితులను పర్యవేక్షించానని చెప్పారు.

# తెలంగాణలో పదోతరగతి వార్షిక ఫలితాలు విడుదల

తెలంగాణలో పదోతరగతి వార్షిక ఫలితాలు విడుదలయ్యాయి. ఇవాళ మధ్యాహ్నం రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేశారు.ఈ ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈసారి ఫలితాల్లోనూ బాలికలు సత్తా చాటి 'పది' ఫలితాల్లో ఎప్పటిలాగే తమదే తిరుగులేని ఆధిపత్యమని నిరూపించారు. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. మొత్తం ఫలితాల్లో గతేడాది కంటే 1.47 శాతం ఎక్కువ ఉత్తీర్ణత నమోదు అయింది. ఈ ఏడాది 4,629 స్కూల్స్ 100 శాంత ఉత్తీర్ణత సాధించగా ఒక్క విద్యార్థి కూడా పాస్ కాని పాఠశాలలు రెండు ఉన్నాయి. ఫలితాలు వెబ్ సైట్ల ద్వారా తెలుసుకోవచ్చని ఎస్ఎస్‌సీ బోర్డు పేర్కొంది. ఈ సారి జీపీఏ విధానం తొలగించి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్ల విధానం తీసుకువచ్చారు. కనీస మార్కులు వస్తే పాస్ లేదంటే ఫెయిల్ అని మార్కుల మెమోపై నమోదు చేశారు.

**మహబూబాబాద్ టాప్ వికారాబాద్ లాస్ట్**

ఈసారి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా 99.29 శాతంతో అగ్రస్థానంలో నిలువగా, వికారాబాద్ జిల్లా 73.97 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. 99.09 శాతం ఉత్తీర్ణతతో సంగారెడ్డి జిల్లా రెండో స్థానంలో నిలిచింది. 88.53 శాతం ఉత్తీర్ణతతో హైదరాబాద్ 30వ స్థానంలో నిలిచింది. గతేడాది నిర్మల్ జిల్లా టాప్ లో ఉండగా వికారాబాద్ జిల్లా చివరి స్థానం దక్కించుకున్నాయి. ఈసారి ప్రైవేటు స్కూళ్లను వెనక్కి నెట్టి 98.79 శాతం ఉత్తీర్ణతతో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో అత్యధిక ఉత్తీర్ణ శాతం పొందాయి. అత్యధికంగా 94.01 పర్సంటేజ్ తో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా తెలుగు మీడియంలో 83.46 శాతం విద్యార్థులు, 87.72 శాతం మంది ఉర్దూ మీడియం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సబ్జెక్టుల వారీగా సాంఘీక శాస్త్రంలో అత్యధికంగా 99.43 శాతం మంది విద్యార్థులు పాస్ కాగా అత్యల్పంగా గణితంలో 96.18 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కాగా ఈ ఏడాది మార్చి 21 నుంచి ఏప్రిల్ 3 వరగు జరిగిన పదోతరగతి వార్షిక పరీక్షలకు మొత్తం 5,07,107 మంది విద్యార్థులు హాజరయ్యాయి.

**జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు:**

జూన్ నుంచి 13వ తేదీ వరకు పదోతరగతి అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షళు నిర్వహించబోతున్నట్లు ఎస్ఎస్సీ బోర్డు ప్రకటించింది. సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపునకు మే 16 వరగు గడువు ఇచ్చింది. రీ




కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు మే 15 వరకు చాన్స్ కల్పించారు. సబ్జెక్టుకు రూ. 500 చెల్లించి రీకౌంటింగ్ దరఖాస్తునకు, సబ్జెక్టుకు రూ. వెయ్యి చెల్లించి రీ వెరిఫికేషన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

# పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి: ఎంపీ ఆర్ కృష్ణయ్య



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె బుధవారంతో తొమ్మిదో రోజుకు చేరింది. ఇందులో భాగంగా పార్ట్ టైం అధ్యాపకులు చలో ఓయూ పేరుతో మహాధర్నా కార్యక్రమాన్ని ఓయూ పరిపాలన భవనం గేటు ముందు నిర్వహించారు. ధర్నా శిబిరానికి పలువురు హాజరై సంఘీభావం తెలిపారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ న్యాయమైన పార్ట్ టైం టీచర్ల అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై రెండు రోజులలో సీఎం గారితో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకునేటట్లు చర్చిస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్లకు మరియు టీచర్లకు అనుభవమే అత్యంత ముఖ్యమైన గీటురాయని అన్నారు. అనుభవం కలిగిన వారిని తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఉండదని, బడి చెప్పే పంతుళ్లు రోడ్లకు ఎక్కించిన పాలన ఉండదని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్దపెద్ద మాటలు మాట్లాడడం, రెచ్చగొట్టడం ప్రజా నాయకుని లక్షణం కాదని చురకలు అంటించారు. అధికారంలోకి వచ్చాక ప్రజల మేలు గురించి ఆలోచించే నాయకత్వమే సుదీర్ఘకాలం వర్ధిల్లుతుందని అభిప్రాయపడ్డారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీ పార్ట్- టైం అధ్యాపకుల గురించి వాగ్దానాలు చేసి, వారి సమస్యలను పరిష్కరిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చి నేడు వారి జీవితాలను రోడ్ల మీద వేసే నిర్ణయాలు తీసుకోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు అబ్బాస్, ఐఎఫ్టీయు జాతీయ నాయకులు ఎం. శ్రీనివాస్, పీడీఎస్యూ జాతీయ నేత పి. మహేష్ మాట్లాడుతూ శ్రమదోపిడిలో భాగంగా ప్రభుత్వాలు, యూనివర్సిటీ యంత్రాంగాలు తీసుకొచ్చిన అత్యంత దోపిడీ విధానం ఈ పార్ట్ టైం అధ్యాపక నియామకమని అన్నారు. ఇటువంటి విధానంలో పనిచేసే అధ్యాపకులు అత్యంత ఆవేదనకు, ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఈ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న న్యాయమైన పోరాటానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపక సంఘం నాయకులు సోమేష్, జానకి రామ్ రెడ్డి, నలిగంటి శరత్, యుగంధర్, ఎస్వీ రత్నం, దుబ్బ రంజిత్ తదితరులు పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి మహిళా అధ్యాపకులు బోనాలు ఎత్తుకొని, డప్పులు కొడుతూ, పోతరాజు వేషం వేసి విభిన్న కళా రూపాలతో నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా ధర్నా స్థలికి చేరుకున్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ముక్తకంఠంతో నినదించారు.

# మే.. అంటే "డే"

## కార్మికుల స్వేచ్ఛ డే..!!!



**నిర్మల్ తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 30 :** వెంకగారి భూమయ్య సీనియర్ జోర్నలిస్ట్ విశ్లేషణ నేటి కంప్యూటర్ యుగంలో కార్మికులకు రోజు రోజుకు పని ఒత్తిడి పెరిగి, కార్పోరేట్స్ శక్తుల చేతుల్లో నగిలిపోతున్న ఈ రోజులలో కార్మికునికి ఓ కార్మిక దినోత్సవం స్వేచ్ఛా జరుపుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా మేడే అనే కార్మిక దినోత్సవం జరుపుకున్నారు. కొందరికి అనేక సందేహాలు కూడా ఉంటాయి. ఎక్కడైతే కార్మికులు రక్తం చిందించారో అక్కడ కార్మిక దినోత్సవం జరపడం లేదు అనేది కూడా తెలుసు.ఇప్పుడు మన భారతదేశంలో కూడా కార్మికుల స్వేచ్ఛను కాలరాస్తున్న వేళ కార్మికులు కార్పొరేట్ చేతులలో చిక్కుకొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ వ్యవస్థలని ప్రవేట్ వ్యవస్థలగా మార్చేశారు. ఇక కార్పొరేట్ శక్తులు కార్మికుల హక్కులను కాలరాస్తున్న వేళ. కార్మికులు మేడెను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావున కార్పొరేట్ శక్తుల చేతుల్లో హక్కులు బంది కాకుండా కాపాడుకునే బాధ్యత కార్మికుల యూనియన్ల చేతుల్లోనే ఉందని చెప్పకనే చెప్పవచ్చు. కార్మిక మేడే ను విదేశీలలో నిర్వహించడం లేదని కొందరు కార్మిక వ్యతిరేకులు నిషేధించాలని ప్రయత్నం చేస్తున్నారు. అంటే కార్మికుల హక్కులను కలరాస్తున్నట్లు కదా... మే డే వస్తే చాలు కమ్యూనిస్టుల పై నిందలు వేస్తూ ఎందరో కార్మిక వ్యతిరేకులు నిందిస్తున్నారు. అయినా సరే కార్మికుల పక్షాన నిలుస్తూ కమ్యూనిస్టులు పోరాటాలు చేస్తున్న వేళ... వారికి పూర్తిస్థాయి మద్దతిస్తూ నిలువాల్సిన బాధ్యత కార్మికులదే....! అమెరికాలో మాత్రం దీన్ని 'లాయల్టీ దే'గా వ్యవహరిస్తున్నారు. పలు దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు నాంది పలికింది. ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం ప్రారంభించారు. దీనికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. కానీ ఇది ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. 1890, మే 1న బ్రిటన్‌లోని హైడ్ పార్క్‌లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్. ఆ పైన అనేక ఐరోపా దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. ఆపై ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలూ, నిరసన ప్రదర్శనలూ చేపట్టడం పరిపాటైంది.కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలోని కొందరు రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు. తమ శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయని శ్రామికులు గొంతెత్తారు. ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం నినదించి, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత జరిగిన అతిపెద్ద మార్పు. 1900 నుంచి 1920 వరకూ యూరప్‌లో ప్రభుత్వ, ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే1న నిరసన ప్రదర్శనలు జరిగేవి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మే డే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరవాతి దశకంలో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు. హిట్లర్ పాలనలో ఆ రోజుని జాతీయ కార్మికుల దినోత్సవంగానూ జరుపుకునేవారు. ఇటలీలో ముసోల్ని, స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకోలు మే డే పైన అనేక ఆంక్షలను విధించారు.ఇక, 1923లో తొలిసారిగా భారత్‌లో 'మే డే'ను పాటించారు.. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో అప్పటి నుంచే కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. ఈ చైతన్యంతో 'మే డే'ను పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1ని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి.



# ప్రభుత్వ పథకాలు నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా

పేదరిక నిర్మూల కోసమే

ప్రజా ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కి ప్రత్యేక కృషి

తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్

నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 29 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోసా కల్పించ నుందని, తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం తన పాలన సాగిస్తుంది అన్నారు.సాంస్కృతి సాంప్రదాయాలలో ఎన్నో ప్రత్యేకతలు కలిగిన తెలంగాణ, ప్రత్యేక రాష్ట్రం కోసం దశాబ్దాల పోరాటం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థులు, కార్మికులు, కర్షకులు , మహిళల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వివరించారు. నూతనంగా ఏర్పడే రాష్ట్రానికి పది సంవత్సరాలు గడిచిన ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ కు పట్టం కట్టారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిందని ఇంకా చేయవలసింది ఉంది అన్నారు. రూ.25 లక్షల 50 వేల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు, ఏటా ఎకరాకు 12 వేల చొప్పున రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12000 సహాయం తదితర అంశాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. తొలి భారత ప్రధాని నెహ్రూ ప్రధానంగా నీటిపారుదల, విద్య, అంశాలపై దృష్టి పెట్టారని, ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, ఆ తర్వాత ప్రధాన మంత్రులు పీవీ నరసింహారావు మన్మోహన్ సింగ్ ఆధునిక అభివృద్ధి, టెలికామ్, సాఫ్ట్ వేర్ వంటి శాస్త్ర సాంకేతిక రంగాలలో విప్లవాత్మకమైన అడుగులతో మార్పులు తీసుకువచ్చారని వెల్లడించారు. నాడు ముందు చూపుతో అన్ని రంగాలలో ముందుకు సాగాలి అని దృష్టి సారించారని వారి కృషి వల్లనే భారత్ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 60 వేలకు పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని ఏడాదిలోనే రాష్ట్రానికి 25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన కృషి ఫలించిందని అన్నారు. ఇటీవల రాజీవ్ యువ వికాసం పేరుతో ఒక అద్భుత పథకం ఆవిష్కృతమైందని ఒకటి రెండు నెలల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నూతి పేర్కొన్నారు.

# మే 7 నుంచి ప్రారంభం కానున్న విశ్వసుందరి పోటీలను తక్షణం రద్దు చేయాలి

## సైంటిఫిక్ స్టడీ ఫోరం డిమాండ్



**హనుమకొండ ,తెలంగాణ సేన న్యూస్ :** కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేశంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా వున్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయనీ సైంటిఫిక్ స్టడీ ఫోరం(ఎస్.ఎస్.ఎఫ్), కాకతీయ యూనివర్సిటీ కో- ఆర్డినేటర్ అమర్ నాథ్ అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్‌లో మౌలిక సదుపాయాల లేమి కారణంగా వేలాది పాఠశాలలు మూతపడ్డాయి. ఇప్పటికే నడుస్తున్న పాఠశాలల్లో విద్యార్థినులకు తాగు నీరు, వాష్ రూమ్స్ వంటి కనీస వసతులే లేవు. మరోవైపు నిరుద్యోగం యువతను తీవ్రంగా వేధిస్తోంది.ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో మే 7 నుంచి హైదరాబాద్ లో నిర్వహించబోయే ప్రపంచ సుందరి పోటీలు ప్రభుత్వాల విద్యార్థులు మరియు యువత పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమనీ రుజువవుతోంది. ఈ పోటీలను సైంటిఫిక్ స్టడీ ఫోరం (%ూాఖీ%) కాకతీయ యూనివర్సిటీ (%ఖఖ% )యూనిట్ వ్యతిరేకిస్తుంది.1994లో ఐశ్వర్య రాయ్ మిస్ వరల్డ్‌గా ఎంపికైన సందర్భంలో, అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత్‌లో గ్లోబలైజేషన్, ఫ్యాషన్, గ్లామర్ నెట్‌వర్కులు వేగంగా ప్రవేశించాయి. ఆ ప్రభావంతో దేశంలో ఫ్యాషన్ ఇండస్ట్రీ, పాశ్చాత్య జీవనశైలికి ప్రాధాన్యం పెరిగింది. విలువల ఆధారిత యువతను ముఖ్యంగా మహిళలను వ్యాపార ఉత్పత్తులుగా మార్చే సంస్కృతికి అదే నాంది అయ్యింది. ఇప్పుడు కూడా ప్రస్తుత పాలకులు తిరిగి అదే పద్ధతి కొనసాగిస్తున్నారు. మహిళలను వ్యాపార వస్తువుగా చూపే ఇటువంటి విశ్వసుందరి పోటీలను అన్ని వర్గాల ప్రజలు సైతం వ్యతిరేకించాలని మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచే ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకూడదని సైంటిఫిక్ స్టడీ ఫోరం %ూాఖీ%)డిమాండ్ చేస్తుంది.విశ్వసుందరి పోటీలు- 2025 ద్వారా దేశ యువతను, సమాజాన్ని ఎటు వైపు మళ్ళించే ప్రయత్నం జరుగుతోందనీ ఆలోచించాల్సిన అవసరం ఉంది .ప్రభుత్వం మహిళల శరీరాన్ని వస్తువుగా మార్చే పోటీలను ప్రోత్సహిస్తున్నారు. ఇది సాంస్కృతికంగా, నైతికంగా ఖండించదగిన విషయం.ప్రభుత్వాలు తక్షణమే ఈ పోటీలను రద్దు చేయాలి. విద్య, ఉద్యోగం, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి. యువత భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఉదయ్, గణపతి, భార్గవ్, మనోహర్, గణేష్, జునైద్, పున్నం , సాయి కుమార్ పాల్గొన్నారు.

# యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి




**నిర్మల్ :ఏప్రిల్ 30:తెలంగాణ సేన న్యూస్ :** యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాదులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో ఆయన వారి ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ సంవత్సరం యాసంగి పంట 54 లక్షల 89 వేల ఎకరాల్లో సాగు కాగా, దాదాపు కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేశామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ, తూకం, శుద్ధీకరణ యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, గన్ని బస్తాలు లాంటి వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తరుగు పేరిట అదనంగా ధాన్యం తీసుకోవద్దని స్పష్టం చేశారు. ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలు సిద్ధంగా ఉంచాలని, కూలీల కొరత లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలన్నారు. గోదాముల పర్యవేక్షణ కూడా నిరంతరంగా కొనసాగించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కేంద్రంలో అవసరమైన యంత్రాలు, సామగ్రి అందుబాటులో ఉంచామని వివరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తో కలిసి పర్యవేక్షణ చేపడతామని, నిర్ణిత సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తిచేస్తామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఏ డి మార్కెటింగ్ గజానంద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్పన్, రోగి సహాయత ట్రస్ట్ ల చేయూత




**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 30 :** గాంధీ దవాఖానలోని ఓపి భవనంలో ఉన్న ఫిజియోథెరపీ విభాగంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఫిజియోథెరపీ పరికరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి.హెచ్.రాజకుమారి ప్రారంభించారు. పలు రకాల రుగ్మతలతో శారీరకమైన బాధల నుండి ఫిజియోథెరపీ ఎక్సర్సైజ్ ల ద్వారా ఉపశమనం లభిస్తుందని ఆమె అన్నారు. న్యూరో, ఆర్తో, సర్జరీ, గైనిక్, ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల సిఫారసు మేరకు వచ్చే రోగులకు ఇక్కడ ఆధునిక పద్ధతిలో ఫిజియోథెరపీ నిర్వహించి, రోగులు త్వరగా కోలుకునేందుకు తమ సిబ్బంది పని చేస్తున్నారని ఆమె అన్నారు.ఫిజియోథెరపీ విభాగాన్ని ఆధునికరించేందుకు సహకారం అందించిన అర్పన్, రోగి సహాయత ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఆమె అభినందించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబోద్ కుమార్, ఆర్థోపెడిక్ హెచ్ఓడి డాక్టర్ బి. వాల్యా, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి, అర్పన్ సంస్థ ప్రతినిధులు పరిమల్ పారిక్, చందూభాయ్, హితేంద్ర, అనిత, మయాంక్, సుధీర్, ప్రేమల్, రోగి సహాయత ట్రస్ట్ ప్రతినిధులు దేవేందర్ మెహతా, వీణ, విమల, సునీత, గీత, సంగీత, రంజన్, సోషల్ వర్కర్ జీ.పవన్ కుమార్ యాదవ్, ఫిజియోథెరపీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన సాన్ జాన్ విద్యానికేతన్ విద్యార్థులు



**చౌటుప్పల్, తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం వద్ద ఉన్నటువంటి సన్ జన్ విద్యానికేతన్ స్కూల్ లో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించడం జరిగిందని సాన్ జాన్ స్కూల్ మేనేజర్ ఫాదర్ అనీల్, స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ మాథ్యూ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్నటువంటి వారు కేవలము విద్యను సంపాదించుకోవడం మాత్రమే కాదు విలువలతో కూడినటువంటి విద్యలు పొందుకున్నారు సమాజంలో ఒక మంచి విద్యార్థిగా పౌరుడిగా ఈరోజు వారు ఎంతో చక్కటి ఆదర్శవంతమైనటువంటి జీవితాన్ని ఇస్తున్నటువంటి విద్యార్థులు ఉన్నారు. ఈ స్కూల్ కి ఎంతో ఘనత ఉన్నది ప్రతి సంవత్సరము కూడా ఇక్కడ చదివినటువంటి విద్యార్థి విద్యార్థులు ఎవరైతే ఉన్నారో 10వ తరగతి పరీక్షలు రాసినటువంటి వారు వారందరు కూడా చక్కటి మార్కులతో విజయాన్ని సాధించారు ఈ యొక్క ఘనత అనేది ఇక్కడ పనిచేస్తున్నటువంటి ఫాదర్స్ అదే విధంగా ఇక్కడ వారికి విద్య అందిస్తున్నటువంటి టీచర్స్ మేమందరము కలసి మరి కష్టపడి మరి వారిని అన్ని విధాలుగా విద్యారంగంలో నడిపించడానికి కృషి చేస్తున్నారు ఇంకా కృషి అనేది ప్రతి సంవత్సరము కూడా రానున్నటువంటి సంవత్సరాలలో కూడా మంచి విద్యను ఇవ్వడానికి మేము పాటుపడతాము మరియు ఒక సంవత్సరం కూడా ఇక్కడ చదివినటువంటి 36 మంది స్టూడెంట్స్ ఈ యొక్క పరీక్షలు రాశారు. 36 మంది స్టూడెంట్స్ కూడా చక్కటి మార్కులతో పాసయ్యారు. ఈ యొక్క ఘనత అనేది ఇక్కడ ఉన్నటువంటి స్టాఫ్ మెంబెర్స్ అందరు కూడా వారు ఇచ్చినటువంటి కృషి కాబట్టి ఒక సమయంలో టీచర్స్ కి స్టూడెంట్స్ కి మేనేజ్మెంట్ తరఫున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని వారు అన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ముధోల్:30ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ చీరాల వెంకటేశ్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లోని పిఏ సిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసి న సమావేశంలో మాట్లాడుతూ రైతు లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగో లు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతులకు నేరుగా తమ ఖాతాల్లో వరి డబ్బులను జమ చేయడం జరుగు తుందన్నారు. ఏ గ్రేడ్ రకం వరి ధాన్యానికి రూ.2320బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 ధరను చెల్లించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్ ,నాయకులు తాటివార్ రమేష్,మోహన్ యాదవ్,జీవన్, ఉమేష్, అశోక్ తో పాటు రైతులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ వంగపల్లి



**తెలంగాణ సేన :** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భక్తిరత్న అవార్డు గ్రహీత యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం కైలాసపుర శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర దేవాలయాల వ్యవస్థాపకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి బుధవారం గజ్వేల్ లో జరిగిన రాజా మార్కండేయ సినిమా మేనేజర్ కాసం రాము లావణ్యల పుత్రిక భార్గవి - క్రాంతి కుమార్ల వివాహ లగ్న నిశ్చయ కార్యక్రమానికి సతీసమేతంగా హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు . ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ముదిమాణిక్యం నకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తేరాల మహేందర్ మాధవి దంపతులతో పాటు సినీ నిర్మాత సామ శ్రీధర్ ప్రశాంతి దంపతులు , నూతన వధూవరుల ఇరువైపు బంధు వర్గాలు హాజరయ్యారు.

# పది ఫలితాలలో శ్రీ గౌతమ్ హైస్కూల్ ప్రబంజనం.

యాదగిరిగుట్ట మండలంలో అత్యధిక మార్కులు , వందశాతం ఫలితాలతో మొదటి స్థానం

శ్రీ గౌతమి హై స్కూల్ పరీక్షలలో విజయకేతనం ఎగురవేశారు .

విద్యార్థులకు శుభాకాంక్షలు

యాజమాన్యాన్ని అభినందించిన తల్లిదండ్రులు.




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 30 :** పదవ తరగతి పరీక్షలలో శ్రీ గౌతమి హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తమ పాఠశాల మండలంలో అత్యధిక మార్కులతో ముందంజలో, 100శాతం ఫలితాలు సాధించి మొదటి స్థానం దక్కించుకుందని కరస్పాండెంట్, ప్రిన్సిపల్ మిరియాల దుర్గాప్రసాద్ ప్రకటించారు. విద్యార్థిని కొంపెల్లి రమ్యశ్రీ తండ్రి దేవదాస్ 10/10 జీపీఏ, 566/600 మార్కు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో ముందు నిలిచింది అని తెలిపారు.అదేవిధంగా పాఠశాల విద్యార్థి ఎన్ అభిరామ్ తండ్రి పాండు 10/10 జీపీఏ 551/600 సాధించి రెండవ స్థానంలో నిలిచినట్లు వివరించారు.పాఠశాల విద్యార్థులు 100.శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మిర్యాల దుర్గాప్రసాద్ పాఠశాల డైరెక్టర్ మిరియాల అన్నపూర్ణ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్రీ గౌతమ్ హై స్కూల్ లో మంచి విద్యాబోధన జరుగుతుందని, పిల్లల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధను తీసుకోవడం వల్ల మా పిల్లలు మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు అయ్యారని సంతోషం వ్యక్తపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెరుగన్నం పంపిణీ



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ దొంతుల సత్యనారాయణ మేఘమాల దంపతుల సౌజన్యంతో పెరుగన్నం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ రావి కంటి చంద్రశేఖర్, మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా లయన్ దొంతుల సత్యనారాయణ మేఘమాల వివాహ వార్షికోత్సవం, అక్షయ తృతీయ సందర్భంగా పెరుగన్నం పంపిణీ చేయడం జరిగిందని, అక్షయ తృతీయ రోజున వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని దొంతుల సత్యనారాయణ మేఘమాల దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పెరుగన్నం పంపిణీ, నిరుపేద మహిళలకు చీరలు, పంపిణీ చేయడం జరిగిందని వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటున్న లయన్ దొంతుల సత్యనారాయణ మేఘమాల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, అయిత సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, రుక్మయ్య, లచ్చులు, కాశీనాథ్ పాల్గొన్నారు.

# నిర్మల్ భాష్యంలో అద్భుత ఫలితాలు




**నిర్మల్ :ఏప్రిల్ 30:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ పట్టణంలోని భాష్యం ఉన్నత పాఠశాల, ప్రియదర్శిని నగర్ విద్యార్థులు మొదటి బ్యాచ్ తోనే అద్భుత ఫలితాలు సృష్టించారు. ఇందులో 572 మార్కులతో అక్షర మొదటి స్థానంలో నిలిచింది, మరియు జాగృతి 560, అమృతలక్ష్మి 555 , హర్షిని 544, భవ్య 539, నిహాంత్531, లాస్య 526 విజయ్ 511 మార్కులు సాధించారు. 100% ఉత్తీర్ణతతో మొత్తం 20 విద్యార్థులలో 8 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో భాగంగా పాఠశాల ప్రెసిడెంట్ పూంద్రు సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ ప్రియా కపిల్, కరస్పాండెంట్ కౌశిక్, ప్రిన్సిపల్ ప్రశాంత్ లు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# నిరాశ్రయులకు గొడుగులు పంపిణీ



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** స్కై ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఓ. పావని అక్షయ తృతీయ సందర్భంగా తీవ్రమైన ఎండకు ఇబ్బంది పడుతున్న నిరాశ్రయులకు గొడుగులు పంపిణి చేసి, చెప్పులు లేకుండా ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్న వారిని గ్రహించి చెప్పులు అందించి, ఎండ తాకిడికి తట్టుకునేందుకు ఓ. ఆర్.ఎస్ ను అందించారు.

# నే డే " మే ' డే పోస్టర్ ఆవిష్కరణ




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్, కార్మిక హక్కుల పోరాట సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన "మే డే" వాల్ పోస్టర్ను బుధవారం హైదరగూడలోని ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూ జేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్ను ఆవిష్కరించారు. ఆయనతో పాటు తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి కేసీఎస్ ప్రసాద్, నేతలు ఇ.బాబు, కార్మిక హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు సురుగు ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గిపోతుండటంతో నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరుగుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో కార్మిక లోకం సంఘటితంగా మే డేను స్ఫూర్తిగా తీసుకొని తమ హక్కులను సాధించుకునేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతనవధువరులను ఆశీర్వాదిచిన కాంగ్రెస్ యువజన రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య



**ఏటూరునాగారం తెలంగాణ సేన :** మంత్రి సీతక్క సూచనలమేరకు ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా వివాహ రిసెప్షన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ యువజన రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య ఈ కార్యక్రమ ంలో రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యురాలు ఎండీ వలియాబీ-సలీం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా,గణేష్,గాయాజ్,సునార్కని శ్రీనివాస్,భరత్,గణేష్,సాయి, రాజ్ కుమార్, లక్ష్మణ్,సాయి,సద్దాం,రవి సందీప్,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం 2025 పై అవగాహన కార్యక్రమం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం-2025 పై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ ఆర్డీవో మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు రైతులు పాల్గొనడం జరిగినది.

# సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు

కలెక్టరేట్ లో 892వ జయంతి సందర్భంగా, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్ ,ఏప్రిల్ 30 :** సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని, కలెక్టర్ హనుమంతరావు శ్లాఘించారు. బుధవారం కలెక్టరేట్ లో మహాత్మ శ్రీ బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మూఢా ఆచారాలను పారద్రోలి ,కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి చేసిన కృషి ఎనలేనిది అని, గొప్ప సంఘసంస్కర్త గా అభివర్ణించారు.బసవేశ్వరుడు జగత్ గురువు గా, వారు చూపిన మార్గంలో నడుస్తూ ,ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఒకరినొకరు పరస్పరం గౌరవించుకుంటూ , ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఉద్రిక్త వాతావరణం ఉండదని అన్నారు.ఆయన జీవిత చరిత్ర నేటి తరానికి తెలవాల్సిన అవసరం ఉందన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ సమాజ చైతన్యానికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, వివిధ కుల సంఘ నాయకులు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో ఘనంగా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బుదవారం నాడు శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా వీర శైవ లింగాయత్ సమాజం గజ్వేల్ వారి ఆధ్వర్యంలో బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీర శైవ లింగాయత్ నాయకులు మఠం శివకుమార్, డాక్టర్ కుమార స్వామి, బాలకుమార్ సుంకరి మాట్లాడుతూ అందరికీ బసవేశ్వర జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ, సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన భారతీయ దార్శనికుడు, ప్రజా నాయకుడు బసవేశ్వరుడని, సమాజంలోని మత ఛాందసాన్ని ఖండించి, సాంఘిక దురాచారాల మీద పోరాటం చేయడమే కాకుండా, వర్ణ, కుల, లింగ వివక్ష లేని సమాజం కోసం 900 ఏండ్ల క్రితమే పోరాడిన సామాజిక దార్శనికుడు బసవేశ్వరుడు అని కొనియాడారు. బసవేశ్వర బోధనలు అనుసరణీయమని మహాత్మ బసవేశ్వర చూపిన అడుగుజాడల్లో యువత పయనించాలని సూచించారు. బసవేశ్వరుడి సేవలు, బోధనలను స్మరించుకొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు గజ్వేల్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబాను దర్శించుకున్న లయన్ అమర్నాథ్ రావు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ లక్ష్మీ ప్రసన్న కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని సాయిబాబాను దర్శించుకున్న లయన్స్ క్లబ్ 320 డి వైస్ గవర్నర్ అమర్నాథ్ రావు, అనంతరం ఇటీవల మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా లయన్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, ప్రతి ఒక్కరూ సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక ప్లాట్ ఫామ్ అని లయన్స్ క్లబ్ లో చేరడానికి అవకాశం ఉందని, సేవ చేయాలనే దృక్పథం ఉన్నవారు లయన్స్ క్లబ్ లో చేరి లయన్స్ క్లబ్ సభ్యులుగా సమాజసేవ చేయవచ్చని పిలుపునిచ్చారు లయన్స్ క్లబ్ లో చేరాలి అనుకునేవారు గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్స్ క్లబ్ సభ్యులను సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ ఉప్పల మెట్టయ్య, లయన్ సత్తయ్య,నేతి శ్రీనివాస్, రామ్ ఫణిదర్ రావు, పరమేశ్వర చారి, సంజయ్ గుప్తా, మతీన్, గుడాల రాధాకృష్ణ, డాక్టర్ కుమార స్వామి టీచర్ సత్యనారాయణ,అజయ్, రామ్ రెడ్డి, పేర్ల శ్రీనివాస్,సాయి బాబా దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ ప్రారంభం




**ఎల్బీనగర్, తెలంగాణ సేన న్యూస్ :** ఎల్బీనగర్ కామినేని పక్కన ఉన్నటువంటి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ ఏప్రిల్ 25 నుండి జూన్ వరకు కొనసాగనున్నది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో షాపింగ్, అమ్యూజ్మెంట్స్, ఫుడ్ కోర్ట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. టైమింగ్స్ వచ్చేసి సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఉంటాయని అన్నారు. మూడు నాలుగు, సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ఎంట్రీ ఉంటుందని అన్నారు. 15 అమ్యూజ్మెంట్స్ రైడ్స్ ఉన్నాయని, 150 వరకు స్టాల్స్ ఉన్నాయని అన్నారు. అమెజాన్ ఫ్రెష్ వాటర్ ఫిష్ టన్నల్ ఏర్పాటు చేశామని అందులో 300 రకాల చేపలను ప్రదర్శిస్తున్నామని అన్నారు. ఇందులో ప్రత్యేకంగా చెప్పుకునేది 60 కిలోల అతిపెద్ద ఎరోపామ చేపను ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ మొత్తం 24 గంటలు సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఇందులో దొరికే ప్రతి ఐటమ్ చాలా అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ సమ్మర్ వెకేషన్ లో కుటుంబ సమేతంగా వచ్చి ఇక్కడ సందడి చేయాలని సూచించారు. మరిన్ని వివరాల కొరకు 8686864772 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారం పంపిణీ



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య నాయకులు దూబకుంట భాగ్యలక్ష్మి రుక్మయ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సౌజన్యంతో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, మాట్లాడుతూ ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు దుబకుంట రుక్మయ్య భాగ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని వారి కుటుంబానికి దేవదేవతల అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ, వ్యాపారంలో రాణిస్తూ సేవా కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటున్న రుక్మయ్య భాగ్యలక్ష్మి దంపతులు పలువురికి ఆదర్శమని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, దూబకుంట లచ్చులు, కైలాస ప్రభాకర్, దొంతుల సత్యనారాయణ, కాశీనాథ్, వెంకటేశం, ఉమేష్, కైలాస ప్రశాంత్,లక్ష్మణ్, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# అలిగావా చిట్టీ చిలక దిగావా నేలవంక మంత్రి దామోదర రాజనర్సింహ



**తెలంగాణ సేన :** అందోల్ నియోజకవర్గం తెలంగాణ సేన న్యూస్ బుధువారం (30) నేను వద్దని చెప్పినా వినకుండా నాశాఖలో ఇద్దరిని బదిలీ చేస్తారా?తన శాఖలో కీలకమైన ఇద్దరు ఐఏఎస్ అధికారులను బదిలీ పై మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర. ఆగ్రహం నాకు తెలియకుండా, కనీస సమాచారం లేకుండా ఎలా బదిలీ చేస్తారంటూ మంత్రి ఆగ్రహం ఆ ఐఏఎస్ బదిలీల జాబితాలో లేకున్నా.. చివరి నిమిషం ట్రాన్స్‌ఫర్ చేయడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ కచ్చితంగా బదిలీ అవుతారనుకున్న ఐఏఎస్ అధికారిని తన శాఖలోనే కొనసా గించాలని, ట్రాన్స్‌ఫర్ చేయవద్దని కొద్ది రోజుల క్రితమే ఆ మంత్రి ప్రభుత్వ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేసిన పట్టించుకోని వైనం ఆ వినతిని పరిగణనలోకి తీసుకోకుండా ఆ ఐఏఎస్ అధికారిని సైతం సర్కారు ట్రాన్స్‌ఫర్ చేయడంతో.బదిలీల వ్యవహారంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న మంత్రి దామోదర రాజనర్సింహ దీంతో అలిగి..సోమవారం ఆయన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుని ఇంట్లోనే ఉన్న మంత్రి దామోదర రాజనర్సింహ రాజ్ భవన్‌లో లోకాయుక్త ప్రమాణ స్వీకారాని.

# పరిపూర్ణ వంతమైన ఆరోగ్యం ప్రభుత్వ దృఢ సంకల్పం

అంగన్వాడి కేంద్రాలలో సంక్షేమం ఫలితాల కై సిబ్బంది బాధ్యతతో పని చేయాలి

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడి బాటలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నాణ్యమైన విద్య బోధించాలి

విద్యతో పాటు ప్రేమ ఆప్యాయతలు పంచుతూ అంకితభావంతో పని చేయాలి

మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు.



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 30 :** నిరుపేద పిల్లల పరిపూర్ణ వంతమైన ఆరోగ్యానికి, ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తుందని , కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు.బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ,కొండాపురం నరసింహారావు ఆధ్వర్యంలో సిబ్బంది పదవి విరమణ చెందుతున్న ఐసిడిఎస్ ఉద్యోగులు, ఎ సి డి పి ఓ, కే .రమణ ,సూపర్వైజర్ డి. ఊర్మిళ ను శాలువా కప్పి కలెక్టర్ ఘనంగా సన్మానిస్తూ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లక్షలాది రూపాయలు వెచ్చించి, అంగన్వాడీ కేంద్రాలను రూపకల్పన చేసిందని, సంక్షేమ ఫలితాలు రాబట్టేందుకు,శాఖ సిబ్బంది బాధ్యతతో సత్ఫలితాలను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, బడి బాటల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం చేపట్టి నాణ్యమైన విద్యను బోధించాలి అన్నారు . అంగన్వాడీల ను బలోపేతం చేయడమే కాకుండా పునర్జీవనం చేయాలని, చిన్నారుల సంఖ్య పెంచేందుకు, విద్యతో పాటు ప్రేమ ,ఆప్యాయతలు పంచుతూ ఆకట్టుకునేలా నిర్విరామంగా అంకితభావంతో పని చేయాలని. చిన్నారుల ఆటపాటలతో విద్యలో రాణించేందుకు ప్రయత్నాలు చేయాలని సూచించారు.

# రాజ్యాంగ బద్దంగా రైతుకు వ్యాపారితో సమానంగా హక్కులు కల్పించాలి-ఆర్.ఆర్.అల్వార్ రెడ్డి

**తొలివార్త , 30 ఎప్రిల్ :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. ఆర్.అల్వార్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు బ్యాంకుల వద్దకు భూమిని తాకట్టు పెట్టుకొని అప్పు ఇచ్చే వ్యవస్థ మన దగ్గర లేదు. వ్యాపారస్తుల విషయంలో మాత్రం ఎటువంటి సెక్యూరిటీ లేకుండా రుణాలు ఇస్తున్నారు. బ్యాంకులు రైతులకు కేవలం పంటలను పెట్టుబడిన మాత్రమే ఇస్తున్నారు. పంట రుణము పెట్టుబడి రుణము మాత్రమే ఇస్తున్నారు.ఇలా సగం రుణాలు మాత్రం ఇవ్వడం వలన వచ్చిన రుణాన్ని రైతు తన నిత్యవసరాలకు వాడుకొని పెట్టుబడి సమయం వచ్చేసరికి ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర మూడు రూపాయలకు ఐదు రూపాయలకు వడ్డీ తీసుకువచ్చి వ్యవసాయంపై పెట్టుబడి పెడుతున్నాడు. పంటలో నష్టం ఏర్పడినప్పుడు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది.రైతు యొక్క భూమిని రెవెన్యూ వాల్లు వేరే వాళ్లకు అక్రమ పట్టా చేస్తే బాధిత రైతుకు న్యాయం చేసేది ఎవరు. కోర్టుకు వెలితే అక్రమ పట్టాదారులపైన శిక్ష వేయదు. రెవెన్యూ అధికారులపైన శిక్ష వేయదు, అంటే రైతును మోసం చేసిన వారిపై చర్యలు ఉండవు. అంటే చట్టం తనపని తాము చేయదు రైతు విషయంలో, వ్యాపారిని మోసం చేస్తే చట్టం తనపని తాను చేస్తుంది.



వ్యాపారిని మోసం చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాయి. అంటే రైతుకు మోసం చేయడానికి అందరికి హక్కు ఉంది. న్యాయం చేయడానికి ఎవరు లేరు.రైతును మోసం చేస్తే అంటే రైతు యొక్క భూమిని అప్పు ఇస్తామని మోసం చేసి, భూమి రిజిస్ట్రేషన్ చేసుకుంటే పోలీసులు కేసు నమోదు చేయరు. దీన్నిబట్టి రైతుకు న్యాయం చేయడానికి పోలీసులు సిద్ధంగా లేరు. బ్యాంకులు కుదువబెట్టుకొని అప్పు ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే ఇస్తారు. అంటే కోటి రూపాయల భూమికి లక్ష రూపాయలు మాత్రమే ఇస్తారు. బంగారం కుదువపెట్టుకుంటే 60 శాతం లోను ఇస్తారు. కాని రైతుకు 1 శాతం మాత్రమే ఇస్తారు. అది వంట ఋణం ఇవ్వకుంటే మాత్రమే అందువల్ల రైతు ప్రైవేటు వ్యాపారులకు భూమిని అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తేనే ఎకరాకు 5లక్షలు మాత్రమే అప్పు ఇవ్వడానికి ఒప్పుకుంటారు, కొన్నిసార్లు రిజిస్ట్రేషన్ చేసుకొని అప్పు ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్కు వెలితే కేసు నమోదు చేయడానికి ఒప్పుకోరు, రెవెన్యూ అధికారుల దగ్గరకు వెలితే న్యాయం చేయరు.అంటే రైతులకు పోలీసులు న్యాయ సహాయం చేయరు, బ్యాంకులు అప్పులు ఇవ్వవు, రైతుల భూములను అక్రమ పట్టా చేసిన వారిపై మరియు అక్రమ పట్టా చేసుకున్న వారిపైన కోర్టులు శిక్ష వెయ్యవు.

ప్రధాన డిమాండ్లు :-

1) రైతులను మోసం చేసినవారిపై సివిల్ కేసు కాదు. క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

2) ఎకరాకు పంట ఋణం లక్ష రూపాయలు ఇవ్వాలి.

3) ఎకరా భూమి కుదువ పెట్టుకొని 40 లక్షల ఋణం ఇవ్వాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమ పెట్టుకోవడానికి.

4) అసైన్మెంట్ చట్టం ఆర్.ఓ. ఆర్. చట్టం సీలింగ్ యాక్ట్ ఆర్.టి.ఏ యాక్ట్ చట్టాలను దిక్కరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

5) రైతుకు చట్టబద్ధంగా ఇన్సూరెన్స్ కల్పించాలి.

6) ఒట్టిపోయిన పాడి ఆవులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
గురువారం 01 - 05 - 2025

## ప్రోటీన్లు అంటే నాన్‌వెజ్ మాత్రమే
# కాదు ఈ పండ్లను కూడా తినవచ్చు



ప్రోటీన్లు ఉండే ఆహారాలు అంటే సహజంగానే చాలా మందికి పప్పు దినుసులతోపాటు చికెన్, మటన్ వంటి నాన్ వెజ్ ఆహారాలు గుర్తుకు వస్తాయి. ఈ క్రమంలోనే మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ప్రోటీన్లు ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ప్రోటీన్లు మనకు అందే స్థూల పోషకాల జాబితాకు చెందుతాయి. అంటే వీటిని ఎక్కువ మొత్తంలో రోజూ తీసుకోవాల్సి ఉంటుందన్నమాట. అందులో భాగంగానే చాలా మంది పప్పు దినుసులతోపాటు నట్స్, నాన్ వెజ్ వంటలను తరచూ తింటుంటారు. వీటిని తింటే మన శరీరానికి కావల్సిన ప్రోటీన్లు లభిస్తాయి. అయితే మీకు తెలుసా.. కొన్ని రకాల పండ్లలో కూడా మనకు ప్రోటీన్లు లభిస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకున్నా మనం ప్రోటీన్లను పొందవచ్చు. ప్రోటీన్లు మనకు రోజుకు ఒక కిలో బరువుకు 0.8 గ్రాముల మేర అవసరం అవుతాయి.

### ఎంత మేర ప్రోటీన్లు అవసరం..?

అంటే సుమారుగా 50 కిలోలు ఉన్న వ్యక్తి 40 గ్రాముల మేర ప్రోటీన్లను రోజూ తినాల్సి ఉంటుందన్నమాట. ఇక మనకు ప్రోటీన్లు అధిక లభించే పండ్లలో జామ పండ్లు కూడా ఒకటి. జామ పండ్లలో ప్రోటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. ఒక మీడియం సైజ్ జామ పండును తినడం వల్ల మనకు సుమారుగా 4.2 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. దీంతోపాటు జామ పండ్లలో విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. అలాగే ఫైబర్ కూడా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. కనుక జామ పండ్లను తింటుంటే ప్రోటీన్లు మనకు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే పనస పండ్లలోనూ ప్రోటీన్లు అధికంగానే ఉంటాయి. ఒక కప్పు పనస పండ్లను తినడం వల్ల మనకు సుమారుగా 2.8 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ పండ్లలో పొటాషియం, విటమిన్ బి6 కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి కండరాల పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడును యాక్టివ్‌గా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక పనస పండ్లను కూడా మనం తరచూ తినవచ్చు.

### కివీ పండ్లలో..

కివీ పండ్లను తినడం వల్ల కూడా మనం ప్రోటీన్లు పొందవచ్చు. ఒక కప్పు కివీ పండ్లను తినడం వల్ల మనకు సుమారుగా 2.1 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ పండ్లలో ప్రోటీన్లతోపాటు విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కివీ పండ్లను తింటే మన శరీరంలో పలు ఎంజైమ్‌లు సైతం ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతోపాటు కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

### దానిమ్మ గింజలు..

ఒక కప్పు దానిమ్మ గింజలను తినడం వల్ల మనకు సుమారుగా 1.5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. దానిమ్మ పండ్లను కూడా ప్రోటీన్లకు మంచి వనరుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్ లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఒక కప్పు అరటిపండును తింటే మనకు సుమారుగా 1.3 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అరటి పండ్లు మనకు తినేందుకు అనువుగా ఉంటాయి. వీటి ద్వారా మనకు అనేక పోషకాలు సైతం లభిస్తాయి. అరటి పండ్లలో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాం.

### చెర్రీ పండ్లు..

ఒక కప్పు చెర్రీ పండ్లను తినడం వల్ల మనకు సుమారుగా 1 గ్రాము మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ పండ్లను తింటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి వాపులను తగ్గిస్తాయి. రోజూ ఈ పండ్లను తినడం వల్ల మైండ్ కూడా రిలాక్స్ అవుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా పలు రకాల పండ్లను తినడం వల్ల కూడా మనం ప్రోటీన్లను పొందవచ్చు. ప్రోటీన్లు పొందాలంటే కేవలం నాన్ వెజ్ ఆహారాలను మాత్రమే తినాల్సిన పనిలేదు.

# ఈ ప్రకృతి విడిది మనమూ బుక్ చేసుకోవచ్చు





పల్లెటూరి వాసన తెలియకుండా పెరిగిందామె! కానీ, ఇప్పుడు పల్లెదనాన్ని పరిచయం చేస్తూ ఆంత్రప్రెన్యూర్‌గా రాణిస్తున్నది. ప్రకృతి ఆరాధకుడైన తన భర్త కలలను సాకారం చేస్తూ.. ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది. పచ్చని పొలాలు, పండ్ల తోటల నడుమ మండువా లోగిలి నిర్మించి.. అతిథులకు ఆహ్వానం పలుకుతున్నది. పశుపక్ష్యాదుల పలకరింపులతో అలరారే ఈ సంప్రదాయ గృహాన్ని జాయ్‌ఫుల్ వీకెండ్ డెస్టినేషన్‌గా నిలిపింది. పంటపొలాలు లేనివాళ్లు, పల్లెలకు దూరంగా వచ్చినవాళ్లు.. వారాంతంలో ఇక్కడికి వచ్చి ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఏనాడూ పల్లె వాతావరణం తెలియని ఆమె.. పట్నవాసులకు గ్రామీణ వాతావరణాన్ని అందిస్తున్నది. వ్యవసాయ క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మలిచిన గ్రీన్ ఎకర్స్ వ్యవస్థాపకురాలు తల్లా అనిత స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే. నేను పుట్టింది హైదరాబాద్‌లో. ఇక్కడే పెరిగాను. ఏనాడూ సిటీ దాటింది లేదు. పల్లెటూరు ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఉద్యోగరీత్యా కొన్నాళ్లు అమెరికాలో ఉన్నాం. మా ఆయన తల్లా వెంకటేశ్వర్‌కు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. ఆయనతో కలిసి వ్యవసాయక్షేత్రంలోకి అడుగుపెట్టాను. అదే గ్రీన్ ఎకర్స్ వీకెండ్ హోమ్‌కు బీజం వేసింది. 1999లో సన్నిహితులతో కలిసి కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమిలో ఆర్గానిక్ వ్యవసాయం మొదలుపెట్టాం. అలా గ్రీన్ ఎకర్స్ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆర్గానిక్ ఫార్మింగ్ చేసినా అంతగా గిట్టుబాటు కాలేదు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే ఆలోచన వచ్చింది. అలా పదేండ్ల కిందట మా వ్యవసాయ క్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణంతో తాతలనాటి మండువా ఇల్లు కట్టించాం. చుట్టూ ఆరు ఎకరాల్లో తోటలు పెంచి వీకెండ్ డెస్టినేషన్ హోమ్‌గా దీనిని తీర్చిదిద్దాం. నిత్యం బిజీగా ఉంటూ, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలుసుకోవడానికి ఓ అందమైన వేదిక ఇది. మా ఆయన సహకారంతో మా వ్యవసాయక్షేత్రాన్ని ఎకో ఫ్రెండ్లీ విహార కేంద్రంగా మలిచాను.

**ఇల్లే అర ఎకరం**

కేరళ, కొచ్చి లాంటి ప్రాంతాలను సందర్శించినప్పుడు అక్కడ కనిపించే మండువ లోగిళ్లు నాకెంతో నచ్చాయి. వాటిని ఆదర్శంగా తీసుకొని దీనిని రూపకల్పన చేశాను. వీకెండ్‌లో సరదాగా పంటపొలాలు, పచ్చని చెట్ల నడుమ స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పునరుత్తేజం కలిగించే ఫార్మ్ స్టే హోమ్ నిర్మాణం కోసం ఎంతగానో అధ్యయనం చేశాను. ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అరుదైన కళాకృతులు సేకరించా. నిర్మాణ శైలిలోనూ ప్రత్యేకత కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నా. కనుచూపు మేరలో చిక్కటి పచ్చదనంతో దీనిని తీర్చిదిద్దాం. అర ఎకరంలో విస్తరించిన ఈ ఇంట్లో ఆరు పడకగదులు, విశాలమైన సిట్ అవుట్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశాం. ఒకసారి గ్రీన్ ఎకర్స్‌లో అడుగుపెడితే.. ప్రపంచాన్ని మర్చిపోయి సరదాగా కాలం గడిపేయొచ్చు.


**01. పసందైన విందు**

యాంత్రిక జీవనంతో పోటీపడుతూ బంధాలకు దూరమైన ఎంతోమంది ఈ పచ్చని పొలాలు, పక్షుల రాగాల నడుమ సేదతీరుతున్నారు. కాంక్రీట్ జంగిల్‌లో బతుకుతున్న ఈ తరానికి మన మూలాలను పరిచయం చేయాలన్న మా సంకల్పం దీంతో నెరవేరింది. గ్రీన్ ఎకర్స్ చుట్టూ పది ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తున్నాం. ఇక్కడ పండించిన వాటినే అతిథులకు భోజనంగా అందిస్తున్నాం. గ్రీన్ ఎకర్స్‌కు ఒకసారి వచ్చిన వారంతా మళ్లీ మళ్లీ రావడానికి ఉత్సుకత చూపుతున్నారు. పంట పొలాల మధ్య హాయిగా కాలం గడుపుతున్నారు. హైదరాబాద్‌తోపాటు బెంగళూరు నుంచి కూడా గ్రీన్‌ఎకర్స్‌లో గడిపేందుకు ఔత్సాహికులు వస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి, స్వదేశానికి వచ్చినవాళ్లు%% తమ బంధువులతో ఇక్కడ గెట్ టుగెదర్ జరుపుకొంటున్నారు.

### అచ్చెరువొందేలా..

ఈ స్టే హోమ్ నిర్మాణ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దీనికోసం దక్షిణ భారతంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, అక్కడ నుంచి పురాతన ఫర్నీచర్ సేకరించాను. ఈ లోగిలిలో కిటికీలు, ప్రధాన ద్వారాలు, తలుపులు, స్తంభాలన్నీ కూడా వంద సంవత్సరాల కిందట డిజైన్ చేసినవాటి శైలిలో ఉంటాయి. ఇంటి ఆవరణ, పరిసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. పిల్లగాలికి ఊగుతూ చిన్నారులను జోలపుచ్చే ఊయలలు, నులక మంచాలు, పడుకునేందుకు పెద్ద పీటలు ఇలా ఇక్కడున్నవన్నీ అచ్చెరువొందిస్తాయి. యూఎస్‌లో స్థిరపడిన మా పిల్లలు కరోనా సమయంలో ఇక్కడికి వచ్చారు. మూడు నెలలు గ్రీన్ ఎకర్స్‌లో మేమంతా హాయిగా గడిపాం. అదే ఆనందాన్ని నాతోపాటు మరెన్నో కుటుంబాలకు అందిస్తున్నాను. ఇంతకీ మా గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే హోమ్ ఎక్కడున్నది చెప్పలేదు కదూ! తెలంగాణలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట క్షేత్రానికి దగ్గర్లో, కూనురు గ్రామ సమీపంలో ఈ ప్రకృతి నిలయం ఉంది.

# హిమాచల్‌ను ముంచిన కాంగ్రెస్ గ్యారెంటీలు



భారతీయ జనతా పార్టీ పాలనలో ఆగమాగమైన హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీల కారణంగా మరింత సంక్షోభంలోకి కూరుకుపోయింది. దీంతో ఆ రాష్ట్రం పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది. సుఖ్‌విందర్ సింగ్ సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ గద్దెనెక్కి రెండేండ్లు కూడా పూర్తికాకముందే ఆ రాష్ట్రం దివాలా దిశగా సాగుతున్నది. ఎలాగైనా హిమాచల్‌ప్రదేశ్ పీఠమెక్కాలనుకున్న కాంగ్రెస్ పార్టీ 2022లో జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 10 గ్యారెంటీలను గుప్పించింది. ఆ గ్యారెంటీలకు ఆకర్షితులైన హిమాచల్ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఎన్నో ఆశలతో ఊరిస్తూ అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ వారి ఆశలను అడియాశలు చేసింది. అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన ఈ గ్యారెంటీల్లో ఇప్పుడు ఏ ఒక్కటీ అమలుచేయడం లేదు. వారంటీ లేని గ్యారెంటీలను నమ్మిన అక్కడి ప్రజలు నట్టేట మునిగారు. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున ఉన్న హిమాచల్ భవన్‌ను అటాచ్ చేస్తూ హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు నవంబర్ 18న ఉత్తర్వులు జారీచేసింది. సెలీ జల విద్యుత్తు కేంద్రానికి సంబంధించిన రూ.150 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశా లు జారీచేసింది. ఆ మరుసటి రోజే టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నేతృత్వంలో నష్టాల్లో నడుస్తున్న 18 హోటళ్లను మూసివేయాలని ఆ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆ హోటళ్లను హైకోర్టు 'తెల్ల ఏనుగులు'గా అభివర్ణించడం గమనార్హం. అంతేకాదు, రిటైర్డ్ ఉద్యోగుల కు రావాల్సిన బకాయిలను సదరు కార్పొరేషన్ చెల్లించకపోవడం ప్రభుత్వ అసమర్థతేనని హైకో ర్టు దుయ్యబట్టింది. సుఖూ నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ పాలనా వైఫల్యాలు పరాకాష్ఠకు చేరాయనడానికి ఈ ఘటనలే నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు హిమాచ ల్‌కు గుదిబండగా మారాయి. కాంగ్రెస్ పాలకుల అసమర్థత కారణంగా ఆ రాష్ట్ర ఆర్థిక వనరులు పెరగడం గ్యారెంటీల పేర అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అప్పులు చేసుకుంటూ పోతున్నది. అయినా గ్యారెంటీలను నెరవేర్చలేదు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పునరుద్ధరణ, ఐదు లక్షల ఉద్యోగాల కల్పన, మహిళలకు నెల నెలా రూ.1,500 ఆర్థిక సాయం, 300 యూని ట్ల వరకు ఉచిత విద్యుత్తు, యువత కోసం రూ.680 కోట్ల స్టార్టప్ ఫండ్, ప్రతి నియోజకవర్గంలో నాలుగు ఇంగ్లిష్ మీడియం పాఠశాలలు, మొబైల్ క్లినిక్‌ల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో ఉచి త వైద్యం లాంటి గ్యారెంటీల వర్షం కురిపించిం ది. అయితే, వీటిలో ఏ హామీ అమలుకు నోచుకోలేదు. ఒకటీ, అరా అమలుచేసినా అవి కూడా కోతలు, కొర్రీలతోనే అసంపూర్తిగా మిగిపోయా యి. ఓపీఎస్ పునరుద్ధరణ హామీని ఎప్పుడో గాలికి వదిలేసింది. మహిళలకు ఇస్తామన్న రూ.1,500 భృతి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఈ హామీని అమలుచేస్తే రాష్ట్ర ఖజానాపై ఏటా రూ.800 కోట్ల భారం పడుతుంది. దీనినుంచి తప్పించుకునేందుకు సుఖూ సర్కార్ విఫలయత్నం చేస్తున్నది. ఈ పథకానికి మొత్తం 7.88 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 28,249 మంది మహిళలను మాత్ర మే అర్హులుగా గుర్తించింది. అక్టోబర్‌కు సంబంధించి రూ.91.62 లక్షలు మాత్రమే అందజేయడం గమనార్హం. 300 యూనిట్ల వరకు ఉచి త విద్యుత్తు ఇస్తామన్న కాంగ్రెస్ పాలకులు అం దుకు ప్రజలపై భారం చార్జీలను పెంచడమే కాకుండా, జల విద్యుత్తు కేంద్రాల ద్వారా ఉత్పత్తి అయ్యే కరెంట్‌ను వాడుతున్న వినియోగదారులపై సెస్ వేయాలని యోచిస్తున్నది. తద్వారా ప్రజల నుంచి ఏటా రూ.2-3 వేల కోట్ల వరకు వసూలు చేయాలన్నది ప్రభు త్వ పన్నాగం. అంతేకాదు, 125 యూనిట్ల లోపు విద్యుత్తు వాడే కుటుంబాలకు ఇస్తున్న రాయితీని నిలిపివేసి ఏటా రూ.200 కోట్ల నిధులను మిగిల్చుకోవాలనేది ఇంకో కుటిలయత్నం. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచకుండా పథకాలు నిలిపివేసి తద్వారా మిగిలే నిధులను ఆదాయం గా చెప్పుకుంటుండటం విడ్డూరం. ఉద్యోగాల విషయంలోనూ అట్లాగే వ్యవహరించింది. ఆర్థిక వనరులను పెంచే విషయమై కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేకపోవడంతో పన్నుల పెంపు, కొత్త పన్నులు తీసుకురావడంపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నది. సీఎం సుఖూ తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి పరిశ్రమలు, గృహ విద్యుత్తు వినియోగదారులకు సబ్సిడీలను నిలిపివేయడం లాంటి చర్యలకు ఉపక్రమించేందుకు యత్నిస్తున్నారు. పర్యావరణం, పాల సెస్ విధించాలని చూస్తుండటం హేయనీయం. అంతేకాదు, సుఖూ సర్కార్ దేశంలో ఎక్కడాలేని విధంగా టాయిలెట్ ట్యాక్స్‌ను తీసుకురావాలనీ ప్రయత్నిస్తున్నది. అయితే ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో సుఖూ తోక ముడవక తప్పలేదు. హిమాచల్‌ప్రదేశ్ జనాభా 77.56 లక్షలు కాగా.. ఒక్కో నెత్తిపై రూ.1.17 లక్షల అప్పు ఉన్న ది. 2018లో ఆ రాష్ట్ర అప్పులు రూ.47,906 కోట్లు ఉంటే, ప్రస్తుతం ఆ సంఖ్య రూ.86,589 కోట్లకు చేరుకున్నది. రెండేండ్లలోనే సుఖూ సర్కా ర్ రూ.22 వేల కోట్లకు పైగా అప్పు చేసింది. అవి చాలవన్నట్టు రూ.2,810 కోట్ల అప్పు పెన్షనర్స్ వెల్ఫేర్ నుంచి తీసుకున్నది. అయితే, ఈ సొమ్మంతా ఎటుపోతున్నదనేది ప్రశ్నార్థకం. భారీగా తెస్తున్న ఈ అప్పులకు లెక్కాపత్రమూ లేదు. హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం ఖర్చుచేసే ప్రతి రూ.100లో రూ.25 జీతభత్యాలకు, రూ.17 పెన్షన్లకు, రూ.11 వడ్డీలకు, రూ.9 తిరిగి చెల్లించే అప్పులకు, రూ.10 గ్రాంట్ల రూపంలో పోతున్నా యి. ఈ లెక్కన మూలధన వ్యయం, ఇతర ఖర్చులకు రూ.28 మాత్రమే రాష్ట్ర ఖజానాలో మిగులుతున్నాయి. ఈ లెక్కలన్నీ స్వయంగా సీఎం సుఖూ అసెంబ్లీ సాక్షిగా వెల్లడించారు. కేంద్రం ఇప్పటికే జీఎస్టీ పరిహారాన్ని నిలిపివేయడంతో ఖజానాకు రూ.2,500-3,000 కోట్ల మేర గండిపడింది. ఈ నేపథ్యంలో 2025-2026 ఆర్థిక సంవత్సరంలో హిమాచల్ ప్రభుత్వానికి అసలైన సవాలు ఎదురుకానున్నట్టు ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సుఖూ నిర్వాకం వల్ల హిమాచల్‌లో ఆర్థిక అత్యయిక స్థితి విధించే దుస్థితి దాపురించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీల కారణంగానే ఇప్పుడు హిమాచల్ రోడ్డున పడ్డది. ఒక్క హిమాచల్ మాత్రమే కాదు, కాంగ్రెస్ పాలి త రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలు కూడా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయాయి. సుఖూకు, రేవంత్‌కు పెద్దగా వ్యత్యాసం లేదని చెప్పడంలో ఏ మాత్ర సంశయం అక్కరలేదు. కాంగ్రెస్ పాలనలో అధ్వాన్నస్థితికి చేరిన హిమాచల్‌ప్రదేశ్‌ను చూస్తుంటే.. మన తెలంగాణ కూడా అధఃపాతాళంలోకి వెళ్తున్న దృశ్యం కండ్లముందు సాక్షాత్కరిస్తున్నది.

# వనితా.. నీవెక్కడ?



అగ్రరాజ్యమైన అమెరికాలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికలు ఎన్నో ప్రశ్నలకు, అనేక సందేహాలకు కేంద్ర బిందువుగా నిలిచాయి. చివరి నిమిషం వరకు సర్వశక్తులొడ్డి పోరాడిన నల్ల కలువ కమలా హ్యారిస్ ఓటమి వెనుక పైకి కనిపించని కారణాలెన్నో ఉన్నాయన్న విషయం ఈ ఎన్నికల ద్వారా మనకు అవగతమైంది. వ్యవస్థీకృతమైన లింగవివక్ష, పురుషాధిక్య రాజకీయ వ్యవస్థ, మహిళా నాయకత్వం పట్ల చిన్నచూపు లాంటి అంశాలు కమలా హ్యారిస్ ఓటమికి ప్రత్యక్షంగా దోహదపడ్డాయి. రాజకీయ అర్హత, పరిపాలనా అనుభవం, విద్యార్హతల వంటి అనేక అంశాలను దాటుకొని అధ్యక్ష రేసులో నిలిచిన కమలా హ్యారిస్‌పై లింగవివక్ష పైచేయి సాధించింది. కమలా హ్యారిస్ ఓటమి ఆమె వ్యక్తిగతం కాదు. అది ప్రపంచంలోని యావత్ మహిళా లోకానిది. ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి, అభ్యుద య భావాలకు నిలయమని చెప్పుకునే అమెరికాలో ఒక మహిళ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించేందుకు, వైట్‌హౌజ్‌లో అడుగు పెట్టేందుకు ఆపసోపాలు పడుతుండటం దేనికి సంకేతం? అమెరికా రాజకీయాల్లో మహిళలు ఏం సాధించలేదని కాదు, ప్రజాప్రతినిధులుగా మహిళామణులు ఎంతో మంది తమ పదవులకు వన్నె తీసుకువచ్చారు. కానీ, అధ్యక్షురాలి పీఠం మాత్రం వారికి అందని ద్రాక్షగానే మిగులుతున్నది. ఇప్పటివరకు ఒక్క మహిళ అధ్యక్షురాలిగా ఎన్నిక కాకపోవడం యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఒక మహిళను తమ దేశ అధ్యక్షురాలిగా అమెరికా ప్రజలు ఎందుకు ఇష్టపడటం లేదు. ఇది మహిళా నాయకత్వం పట్ల వారికున్న అశక్తతకు నిదర్శనంగానే చెప్పవచ్చు. మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునే అవకాశాన్ని అమెరికా రెండుసార్లు కోల్పోయింది. 2016లో హిల్లరీ క్లింటన్, 2024లో కమలాహ్యారిస్ చివరి వరకు పోరాడి ఓటమి పాలయ్యారు. వారి ఓటమికి ప్రధాన కారణం లింగ వివక్షే. ప్రపంచ పెదన్నగా పిలిచే అమెరికాలో లింగ వివక్ష నేటిది కాదు. అన్ని దేశాల్లో వలె 1920 వరకు అమెరికాలో కూడా మహిళలకు ఓటు హక్కు లేదు. సుసాన్ బీ ఆంథోని నాయకత్వంలో జరిగిన ఉద్యమ ఫలితంగా అమెరికా మహిళలకు ఓటు హక్కు లభించింది. ఆ తర్వాత అనేక మంది నారీమణులు ప్రజాప్రతినిధులయ్యారు. మొదటి మహిళా స్పీకర్‌గా నాన్సీ ఫెలోసీ రికార్డు సృష్టించారు. ఈ క్రమంలోనే హిల్లరీ క్లింటన్, కమలా హ్యారిస్ అధ్యక్ష పీఠం కోసం పోటీ పడే స్థాయికి ఎదిగారు. అయితే, పురుషాధిక్యత, లింగవివక్ష కారణంగా వారు విజయతీరాలకు చేరలేకపోయారు. అయితే, అమెరికాతో పోలిస్తే ఆసియా ఖండంలో, ప్రత్యేకించి దక్షిణాసియాలో పరిస్థితులు కాస్త మెరుగ్గా ఉంటాయనే చెప్పుకోవాలి. ఈ ప్రాంతానికి చెందిన చాలామంది మహిళలు తమ దేశాధినేతలుగా సేవలందించారు. భారత్‌లో ఇందిరాగాంధీ, శ్రీలంకలో సిరిమావో బండారనాయకే, పాకిస్థాన్‌లో బెనజీర్ భుట్టో, బంగ్లాదేశ్‌లో ఖలేదా జియా, షేక్ హసీనా, మయన్మార్‌లో ఆంగ్‌సాన్ సూకీ ఆయా దేశాధినేతలుగా రాణించారు. ఇక మన దేశం విషయానికి వస్తే.. దేశ రాజకీయాల్లో ఎంతోమంది మహిళలు తమదైన ప్రత్యేక ముద్ర వేశారు. 1925లో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సరోజినీ నాయుడు ఎన్నిక కావడంతో మొదలైన ఈ ప్రస్థానం ఇప్పటికీ నిరాటంకంగా కొనసాగుతున్నది. అయితే, ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మాత్రం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గురించి. ఆమె మన దేశ ఏకైక మహిళా ప్రధాని. ఆమె మరణం తర్వాత ఇప్పటివరకు మరో మహిళ ప్రధాని పీఠాన్ని అధిరోహించలేదు. నందినీ సత్పతి, జయలలిత, మాయావతి, మమతా బెనర్జీ, సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, తాజాగా మర్లేనా ఆతిశీ ముఖ్యమంత్రులుగా రాణించినప్పటికీ ప్రధాని స్థాయికి మాత్రం చేరుకోలేకపోయారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మంది మహిళలు పాల్గొన్నప్పటికీ అవకాశాలు మాత్రం కొందరికే దక్కాయి. పితృస్వామ్య రాజకీయ వ్యవస్థ ఉండటమే అందుకు ప్రధాన కారణం. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా పురుషాధిక్యతే కొనసాగుతున్నది. మహిళల సామర్థ్యాన్ని కూడా పురుషులే నిర్ణయిస్తుండటంతో అతివలు ఇప్పటికీ వివక్షకు గురవుతునే ఉన్నారు. అయితే, మన దేశంలో జాతీయోద్యమం మొదలు తెలంగాణ సాయు ధ పోరాటం, తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో పురుషులతో దీటుగా మహిళలు కదం తొక్కారు. కానీ, రాజకీయ అవకాశాలు మాత్రం పురుషులకే ఎక్కువగా లభించాయి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వల్ల పరిస్థితి కొంతవరకు మెరుగైనప్పటికీ ఇంకా మహిళలు స్వతంత్రంగా బాధ్యతలు నిర్వర్తించే పరిస్థితులు లేవు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలుగా మహిళలు ఎన్నికవుతున్నా.. వారిని నామమాత్రంగా చూపిస్తూ భర్తలే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత పార్లమెంట్ మహిళా బిల్లును ఆమోదించడం శుభ పరిణామం. ఈ బిల్లు అమల్లోకి వస్తే చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు దక్కుతాయి. మహిళలకు హక్కుగా దక్కాల్సిన సీట్లను వారికే రాజకీయ పార్టీలు కచ్చితంగా కేటాయించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే 2025లో జనగణన చేయనున్న కేంద్ర ప్రభుత్వం 2026లో డీలిమిటేషన్ ప్రక్రియను షురూ చేయనున్నదనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మహిళామణులు సంసిద్ధంగా ఉండాలి. ప్రతి అవకాశాన్ని ఒక మెట్టుగా మలుచుకొని అతివలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రాబోయే శాసనసభ ఎన్నికల నాటికి మహిళలు మానసికంగా దృఢంగా తయారవ్వాలి. రాజకీయంగా బలోపేతమవ్వాలి. ప్రతి పురుషుని విజయం వెనుక మహిళే ఉంటుందని అనాదిగా పెద్దలు చెప్తూనే ఉన్నారు. అలాంటి మహిళను ముందువరుసలో నిలబెట్టేందుకు పురుషాధికత్య, లింగవివక్షలు ఎందుకు అడ్డు వస్తున్నాయో అర్థం కాని స్థితి యావత్ ప్రపంచంలో నెలకొన్నది. ఇకనైనా ఆ స్థితి కనుమరుగు కావాలి. అందుకు అగ్రరాజ్యమైన అమెరికానే కాదు, ప్రపంచంలోని అన్ని దేశాలు మహిళలకు పెద్దపీట వేయాలి. ఇక మన విషయానికి వస్తే.. స్థానిక సంస్థలు, చట్టసభలు, విధానపరమైన నిర్ణయాల్లో మహిళలు భాగస్వాములయ్యే దాకా మహిళా సాధికారిత సంపూర్ణం కాదనే విషయాన్ని మహిళలు గుర్తుంచుకోవాలి. మాట్లాడితే చాలు మహిళల కోసం ఇది చేశాం, అది చేశాం అని గొప్పలకు పోయే ప్రభుత్వాలు ఇకనైనా ఆ దిశగా చర్యలు తీసుకుంటాయని ఆశిద్దాం.

# శీతాకాలం ఉత్సాహంగా తిందాం!



నిరుత్సాహపరిచే శీతగాలుల్లో ఉత్సాహంగా ఉండేందుకు కొన్ని ఎంపిక చేసిన ఆహారాలను తప్పక తీసుకోవాలి. చలికాలంలో ఉండే బద్ధకాన్ని వదిలించుకునేందుకు, చల్లటి వాతావరణంలో కలిగే జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉండేందుకు మీ డైట్‌లో ఈ మెనూ ఉండేలా చూసుకోండి.

**చేప కొవ్వు**

కొవ్వు అధికంగా ఉండే చేపలను వారానికి ఒకసారి తప్పకుండా తినండి. వీటిలో ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఒత్తిడి, ఆందోళన వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు చురుకుదనాన్ని ప్రభావితం చేసే న్యూరోట్రాన్స్‌మీటర్స్ పనితీరుని మెరుగుపరుస్తాయి. కాబట్టి బద్ధకంగా, నిరుత్సాహంగా ఉండేవాళ్లు కనీసం వారానికి మూడు సార్లు చేపల కూర తింటే మంచిది.

**ఆకు కూరలు**

ఆకుకూరల్లో ఉండే విటమిన్ బీ-9 (ఫోలేట్) మెదడులో సంతోషాన్ని కలిగించే సెరటోనిన్‌ని ప్రభావితం చేస్తుంది. పాలకూర, కాలే (లీఫ్ క్యాబేజ్)లతోపాటు మిగతా ఆకుకూరలు కూడా తినొచ్చు. ఆకుకూరల్లో యాంటి ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాబట్టి అన్ని రకాల ఆకు కూరలూ తీసుకునే ప్రయత్నం చేయాలి. అస్తమా, జలుబు, దగ్గు, గొంతునొప్పి తరచుగా బాధిస్తుంటే ప్రతి రోజూ ఏదో ఒక పూట ఆకుకూర ఉండేలా చూసుకోవాలి.

**మేలుచేసే బ్యాక్టీరియా**

జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పని చేయడం వల్ల సాధారణ అలర్జీలు దరిచేరవు. అంతేకాదు శీతాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు వ్యాధినిరోధ శక్తిని పెంపొందించుకోవాలి. ఇందుకోసం జీర్ణవ్యవస్థలో మేలుచేసే బ్యాక్టీరియా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. మజ్జిగ, పెరుగు, యోగర్ట్ తీసుకుంటే మంచిది.

**పుల్లని పండ్లే మేలు**

పండ్లు తింటే ఆరోగ్య మెరుగవుతుందనే అవగాహన అందరికీ ఉంది. అలాగే శీతాకాలంలో పుల్లని పండ్లు తింటే అలర్జీ (జలుబు, తుమ్ములు) వస్తుందనే అపోహ కూడా ఉంది. ఆ అలర్జీలను తగ్గించే, వ్యాధినిరోధకతను పెంచడంలో పుల్లని పండ్లకు మరేవీ సాటిరావు. పుల్లని ఫలరసాల్లో విటమిన్-సి అధికంగా ఉంటుంది. బత్తాయి, నారింజ ఫల రసాలను తరచుగా తాగుతూ ఉంటే శీతాకాలంలో బలుబు సమస్య రాదు.

**దుంపలు మరువొద్దు**

ఎక్కడికి పోయినా మన మూలాలు మరచిపోవద్దని చెబుతారు. ఆరోగ్య విషయంలోనూ అంతే. దుంప(వేర్లు)ల్లో కార్బోహైడ్రేట్‌లు పుష్కలంగా ఉంటాయి. పిండి పదార్థాలతోపాటు ఫైబర్ కూడా వీటిలో ఉంటుంది. క్యారెట్, బీట్‌రూట్, ఆలుగడ్డలు, చామగడ్డలు వంటి దుంపకూరల్ని తప్పక తినాలి.

**హెర్బల్ టీ**

శీతాకాలంలో వేడివేడి టీలు ఎక్కువగా తాగుతారు. పాలతో చేసిన టీ, కాఫీల కంటే హెర్బల్ టీలు తాగితే ఎక్కువ మేలు జరుగుతుంది. లెమన్ టీ, చామంతితో చేసిన టీ తాగితే ఆందోళన వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గుతాయి. హెర్బల్ టీ తాగితే నాడీ వ్యవస్థ మెరుగవుతుంది. గురక సమస్య కూడా తగ్గుతుంది.

# కశ్మీర్ విసురుతున్న సరికొత్త సవాళ్లు

రాజ్యాలు, ప్రభుత్వాలు అత్యంత బలంగా ఉన్నప్పుడు విముక్తి పోరాటాలైనా, విచ్ఛిన్నకర పోరాటాలైనా ఎంత సుదీర్ఘకాలం జరిగినా విజయవంతమయ్యే అవకాశాలు లేవని ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ నుంచి ఎల్‌టీటీఈ వరకు అనేక సంస్థలు నిర్వహించిన సంఘర్షణలు రుజువు చేస్తున్నాయి. ప్రజాస్వామిక స్ఫూర్తితో పాటు ప్రజాచైతన్యం వెల్లువలా లేనంతవరకూ, శక్తియుక్తులపై సరైన అవగాహన లేనంతవరకూ నెత్తురు టేరులు పారడం తప్ప వేరే ప్రయోజనం ఉండదు. కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న సంస్థలకు ఎంత పొరుగు దేశం నుంచి మద్దతు అందుతున్నా మొత్తం భారతదేశ ప్రజల ఆకాంక్షలను అధిగమించి విజయం సాధించడం ఏనాడూ సాధ్యం కాదని ఇప్పటికే తేలిపోయింది. అయినా పహల్గామ్ ఘటనలో అమాయకులైన పర్యాటకుల్ని పొట్టనపెట్టుకోవడం ఉగ్రవాదులకే కాదు, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు కూడా స్వయంఘాతుక చర్యగా మారిందనడంలో సందేహం లేదు. 'సర్జికల్ దాడుల తర్వాత మోదీ ప్రభుత్వం సీమాంతర ఉగ్రవాదాన్ని దాదాపు అరికట్టింది..' అని హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ 6%-%8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో విస్తృతంగా పర్యటించిన అమిత్ షా సరిహద్దుల్లో భద్రతా చర్యలను సమీక్షించారు. అన్ని భద్రతా ఏజెన్సీలు కలిసికట్టుగా సమన్వయంతో జమ్ము కశ్మీర్‌లో శాంతి భగ్నం కాకుండా చూడాలని కోరారు. వాస్తవాధీన రేఖ వద్ద అధునాతన ఎలెక్ట్రానిక్ నిఘా వ్యవస్థల్ని ప్రవేశపెట్టే విషయం కూడా ఆయన చర్చించారు. జమ్ముకశ్మీర్‌లో అమిత్ షా పర్యటించి వచ్చి రెండు వారాలు కాకముందే ఉగ్రవాదులు పహల్గామ్‌లో పెద్ద ఎత్తున పర్యాటకుల్ని కాల్చి చంపారు. 20 నిమిషాల పాటు పర్యాటకుల్ని కాల్చి చంపుతున్నప్పుడు రాష్ట్ర పోలీసులు కానీ, సీఆర్‌పీఎఫ్ కానీ ఒక్కరు కూడా దరిదాపుల్లో లేరు రా, సైన్యం, ఐబీ, బీఎస్ఎఫ్, పోలీసు లేదా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఏమి చేస్తున్నాయి? ఈ సంఘటన తర్వాత దేశ ప్రజల రక్తం మరిగిపోయినట్లు దేశ వ్యాప్తంగా వెల్లువలా వచ్చిన ప్రతిస్పందనలు స్పష్టమవుతున్నాయి. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలైంది. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ 11 సంవత్సరాల్లో అడపాదడపా ఉగ్రవాద ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని చర్యలు తీసుకున్నా ఉగ్రవాదుల నెట్‌వర్క్ విచ్ఛిన్నమైనట్లు దాఖలాలు కనపడడం లేదు. 2016లో యూరీలో 14 మంది, 2018లో కుల్గామ్, పుల్వామాలో 56 మందిని, 2023లో రియాసీలో 9 మందిని చంపడం పెద్ద ఘటనలు కాగా అయిదుగురి లోపు బలిగొన్న సంఘటనలు ఎన్నో. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 2024 జూన్ 9 నుంచి 2025 వరకు ఉగ్రవాదుల హింసాకాండకు 60 మందికి పైగా ప్రజలు బలయ్యారు. వీరిలో 33 మంది సైనికులు కూడా ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే పహల్గామ్‌లో ఇంత పెద్ద సంఖ్యలో పర్యాటకుల్ని మతం అడిగి చంపడం ఒక ఎత్తు. 2000 సంవత్సరంలో అమర్‌నాథ్ వెళుతున్న 32 మంది యాత్రికుల్ని ఇదే పహల్గామ్‌లోని నున్వాన్ బేస్ క్యాంప్ వద్ద కాల్చి చంపారు. ఈ నేపథ్యంలో జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు జరగాల్సిన అమర్‌నాథ్ యాత్ర పరిస్థితిపై ఆందోళన నెలకొన్నది. పర్యాటకులపై దాడి చేసి స్థానిక ఆర్థిక వ్యవస్థల్ని భగ్నం చేయాలన్న ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ పహల్గామ్ దాడి జరిగినట్లు పాక్ సైనికాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ మాటల్ని బట్టి అర్థమవుతుంది. మరి మనకెందుకు ఉపృందలేదు? సీమాంతర ఉగ్రవాదం కశ్మీర్‌లో ప్రజలను ఇంకెంతకాలం బలిగొంటుంది? నిజానికి ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి వచ్చి, మొక్కవోని జాతీయవాద దృక్పథం ఉన్న నరేంద్రమోదీ వంటి బలమైన నాయకుడు గతంలో ఎప్పుడూ లేరని ఆయన అభిమానులు సందర్భం వచ్చినప్పుడల్లా చెప్పుతూ ఉంటారు. 'నా కవిత్వం యుద్ధ ప్రకటనతో సమానం. అది ఊకదంపుడు కాదు.

# పతార లేని పాలన



'ఏం చేస్తున్నావే కోడలా అంటే పారబోసి ఎత్తుకుంటున్నా అత్తా' అన్నదట వెనుకటికి ఓ కోడలు పిల్ల. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు తీరు అందుకు భిన్నంగా ఏమీ లేదు. వరంగల్ సభలో తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్ చదివితే ప్రభుత్వ పెద్దలు తత్తరబిత్తర పడిపోతున్నారు. అన్నింట్లో సున్నా మార్కులు రావడమే అందుకు కారణం. మొదట మంత్రులు, పార్టీ నేతలు గాయి చేశారు. సర్కారు సాధించిన గొప్ప సంగతులేమిటో చెప్పలేక ఎదురుదాడితో సరిపెట్టారు. అడ్డగోలుగా విమర్శలు గుప్పించేందుకే మొగ్గు చూపారు. వారి సంగతి అలా వదిలేస్తే ఇప్పుడు స్వయంగా గుంపుమేస్త్రీ ఆత్మ సమర్థనకు దిగారు. ఆ సమర్థన సెల్ఫ్‌గోల్ లా ఉండటమే విడ్డూరం. ఏడాదిన్నర కాలంగా పథకాలకు చిత్రికలు పడుతున్నారట. సమయమంతా ప్లానింగ్‌లోనే గడిచిపోయిందట. ఇక నుంచి తడాఖా చూపిస్తారట. ఇదీ ఆయన మాటల్లోని సారాంశం. అంటే ఇప్పటిదాకా ఏమీ చేయలేదని ఒప్పుకున్నట్టే. కేసీఆర్ అంటున్నది, ప్రజలు చెవియొగ్గి వింటున్నదీ ఆ మాటే. 'శుష్కప్రియాలు, శూన్యహస్తాలు' తప్ప తమ ప్రభుత్వం సాధించిందేమీ లేదని రేవంత్ చెప్పకనే చెప్పారు. మాట మీద నిలబడటం కష్టం కానీ ఎగ్గొట్టేందుకు ఎన్నో దారులు. రాజు గారు మెచ్చుకొని ఉల్లిగడ్డ చేతుల పెట్టినట్టు శాంపిల్ పథకాలతో సరిపెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ పాలనా పగ్గాలు చేపట్టేనాటికి రాష్ట్రం అంధకారంలో ఉన్నది. ఎటుచూసినా అస్తవ్యస్త స్థితి. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. ప్రతికూల శక్తులు దెబ్బతీయాలని చూస్తున్నాయి. ఆ పరిస్థితుల్లో ఆయన రాష్ట్రాన్ని స్థిరంగా వెలుగుల వైపు నడిపించారు. ప్రగతిపథంలో ప్రథమ స్థానంలో పరుగెత్తించారు. రేవంత్ బడేభాయ్ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కార్ బీఆర్ఎస్ పాలనకు ఇచ్చిన అవార్డులు, రివార్డులే అందుకు తార్కాణం. కేసీఆర్ దూరదృష్టి, దార్శనికత, వ్యూహ చతురత, నాయకత్వ పటిమ అందుకు కారణం. నిరంతర సమాలోచనలతో రాష్ట్రానికి దశ–దిశ నిర్దేశించిన తీరు అద్వితీయం. సంపద పెంచి అందరికీ పంచిన తీరు అనన్య సామాన్యం. అన్ని సూచీల్లో రాష్ట్రం అగ్రస్థానాలకు ఎగబాకడం ఆయన పాలనా సామర్థ్యానికి నిలువెత్తు నిదర్శనం. మామూలుగా సంసారాలు నడపడమే కష్టమంటారు. అలాంటిది సర్కారును నడపడం మామూలు విషయం కాదని ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. 'కనీసం మంత్రిగా చేసిన అనుభవం కూడా లేదు రాష్ట్ర భారాన్ని ఎలా నడిపిస్తారని' పదవిలోకి వచ్చిన కొత్తలో అడిగితే 'గుంపుమేస్త్రీకి అన్నీ తెలియాలా' అని తెలివిగా సమాధానమిచ్చారు సీఎం రేవంత్. అది తప్పించుకుతిరిగే సమాధానమని ఇప్పుడు తేటతెల్లమైంది. ఏడాదిన్నర సాక్షిగా ఆయన పరిపాలనా సామర్థ్యం బట్టబయలైంది. పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించిన పళ్లెంలో రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పగిస్తే ఖాళీ ఖజానా చేతికిచ్చారనే కల్లబొల్లి కబుర్లతో పాలన మొదలుపెట్టారు రేవంత్. బీఆర్ఎస్ అప్పులు చేయడం తప్పని ఇల్లెక్కి కూసినోళ్లు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. గతంలోని అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పుల కంటే ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసింది. మరి ఆ అప్పును ఏ బొందలో పోశారో వారికే తెలియాలి. ఇప్పుడేమో అప్పు పుట్టడం లేదని కూడా బీద అరుపులు అరుస్తున్నారు. పతార పోగొట్టుకొని అప్పు అడిగితే ఎవరూ ఇవ్వరనే కనీస ఇంగితం గుంపుమేస్త్రీకి లేకపోతే ఎలా?

# ఐదేండ్లుంటే అదృష్టవంతులే..



'మళ్లీ మనమే గెలుస్తాం, పదవుల కోసం తొందర వద్దు, వేచి ఉండాలని' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి పదవులపై ఆశలు పెట్టుకొన్న ఎమ్మెల్యేలకు, నాయకులకు పదే పదే ఇదే మాట చెప్తున్నారు. అద్దంకి దయాకర్ పదమూడేండ్ల పాటు నిరీక్షించిన తర్వాత శాసనమండలి సభ్యత్వం దక్కిన విషయాన్ని ప్రస్తావిస్తూ అలా ఓపికతో నిరీక్షించినవారికే పదవులు దక్కుతాయంటున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో పదేండ్లు అధికారంలో ఉంటామని చెప్పేవారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతూ వస్తున్నా కొద్ది మళ్లీ మనమే గెలుస్తామనే ఉపన్యాసం మరింత ఎక్కువ సాగుతుంది. మళ్లీ గెలుస్తామని సీఎం ఎంత గట్టిగా చెప్తున్నా, ఫీల్డ్‌లో వాతావరణం బాగా తెలిసిన ఎమ్మెల్యేలు, నాయకులు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ రాదని గ్రహించి మంత్రి పదవుల కోసం గట్టిగానే డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు వచ్చినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో ఏ ప్రభుత్వం ఉన్నా సీఎంపై ఎవరు విమర్శ చేసినా అధికారపక్షం నుంచి మంత్రులు, శాసనసభ్యులు, నాయకులు మూకుమ్మడిగా దాడికి దిగేవారు. కానీ, రేవంత్‌ను కాంగ్రెస్ సీనియర్‌లు ఔట్ సైడర్‌గానే చూస్తున్నారు. 'ప్రభుత్వం మీద, నా మీద విమర్శలు వచ్చినా స్పందించరా? నేనే సమాధానం చెప్పుకోవాలా?' అని సమావేశాల్లో పార్టీ నాయకులను స్వయంగా ముఖ్యమంత్రి ప్రశ్నించే పరిస్థితి. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనే ప్రచారం జరిగినప్పుడల్లా పదవులు ఆశించేవారు విమర్శలు వినిపిస్తే విపక్షంపై మాటల యుద్ధానికి దిగేవారు. రేవంత్ పాలనలో అది కూడా కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నరవుతున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మంత్రి వర్గ విస్తరణపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది. ఢిల్లీకి సీఎం వెళ్లినప్పుడల్లా మంత్రివర్గ విస్తరణ కోసమే అని ప్రచారం సాగింది. ఉగాదికి ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ఢిల్లీ నుంచి మాత్రం సంకేతాలు ఏమీ అందడం లేదు. కాంగ్రెస్ ఇంచార్జిల మార్పు జరుగుతోంది కానీ, మంత్రివర్గ విస్తరణ మాత్రం జరగడం లేదు. విస్తరణ ఊహాగానాలు వచ్చినప్పుడు సీఎం దృష్టిలో పడేందుకు నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. ఇక్కడ ఆ ప్రయత్నం కూడా ఏమీ లేదు. 'నా చేతిలో ఏమీ లేదు, నిర్ణయం తీసుకునేది హై కమాండే' అని స్వయంగా సీఎం రేవంత్ ప్రకటించారు. మంత్రివర్గంలోకి తీసుకునే అధికారం అయన చేతిలో లేనప్పుడు ఆయన్ని ప్రసన్నం చేసుకోవడం ఎందుకు? వృథా ప్రయాస అనే ఆలోచనలో నాయకులున్నారు. ఏదేని రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత గతంలో సంప్రదాయం ప్రకారం ఢిల్లీ నాయకత్వం సీఎల్‌పీ నాయకుడి పేరును మాత్రమే ప్రకటిస్తుంది. దీనికి భిన్నంగా రాష్ట్రంలో తర్వాత తొలిసారిగా సీఎల్‌పీ నాయకునిగా రేవంత్‌రెడ్డి పేరును ఎన్నికల సమయంలో ప్రకటించడంతో పాటు ఒక్కరే నిర్ణయాలు తీసుకోవడమంటూ ఉండదని, సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారని ఢిల్లీలో వేణుగోపాల్ ప్రకటించడం విడ్డూరం. దీంతో రేవంత్‌కు ముందే బ్రేకులు వేసి సీనియర్లను సంతృప్తి పరిచారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన చాలామంది నాయకులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు బోలెడు ఆశలు పెట్టుకొన్నారు. కానీ, కాంగ్రెస్‌లో పరిస్థితి ఏమిటో వారికి తెలిసింది కాబట్టే ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కాదని బహిరంగంగానే శాసనసభ్యులు ఈసారి విస్తరణలో తమకు అవకాశం ఇవ్వకపోతే ఊరుకునేది లేదని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. మూడు సార్లు మూడు పార్టీలు మారిన వారికి అవకాశం ఇస్తూ కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి అవకాశం ఇవ్వకపోతే సహించేది లేదంటున్నారు. పదేండ్లు విపక్షంలో ఉండి కష్టపడితే తమను పక్కనపెట్టి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి దూరేవారికి ఎలా అవకాశం ఇస్తారని శాసనసభ్యులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి కాకపోతే వచ్చేసారి అవకాశం ఉంటుందిలే అనే నమ్మకం ఉంటే మరో రకంగా ఉండేవారు. ఈ ఐదేండ్లు పూర్తికావచ్చు కానీ, మళ్లీ వస్తామనే నమ్మకం వారిలో కనిపించడం లేదు. మ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో వరుసగా ఐదేండ్ల పాటు కరువు కాటకాలు, తెలంగాణ ఉద్యమం, విద్యుత్ ఉద్యమం–కాల్పులు వంటి తీవ్ర వ్యతిరేకతతో 2004లో బాబు ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. 2004 నుంచి 2009 వరకు కరువు లేదు, మంచి వర్షాలు, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారు. బాబు హయాంలో రూ.150 పింఛన్ వైఎస్ఆర్ హయాంలో అడిగినవారికి లేదనకుండా పింఛన్ రూ.వెయ్యికి పెంచారు. ఫీజు రీ యింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తే, ప్రకృతి కరుణించి, మంచి వర్షాలు కురిస్తే కాంగ్రెస్‌కు బొటాబొటీనా 156 సీట్లు మాత్రమే వచ్చాయి. సాధారణ మెజారిటీకి ఎనిమిది సీట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయి. 2004లో 185 సీట్లు వస్తే అన్ని సంక్షేమ పథకాలు అమలుచేశాక 156 మాత్రమే వచ్చాయి. అదే టీఆర్ఎస్ విషయానికి వస్తే ఉద్యమపార్టీగా 2014లో 63 సీట్లు వచ్చాయి. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం మూడు సీట్లు ఎక్కువ వచ్చాయి. ఐదేండ్ల పాలనలో రైతుబం ధు, కల్యాణలక్ష్మి, రెండు వేల రూపాయల పింఛన్ వం టి పథకాలు, విద్యుత్ సంక్షోభ దశ నుంచి 24 గంటల విద్యుత్తు వరకు అభివృద్ధి పరంగా ఫలితంగా ఐదేళ్ల పాలన తరువాత 88 సీట్లలో విజయం సాధించారు. ఇక ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోకి వస్తే అద్భుతాలు ఏం చేశారని మళ్లీ అధికారంలోకి వస్తారు. కొత్త పథకాల అమలు మాట దేవుడెరుగు గతంలో అమలుచేసిన పథకాలకే దిక్కులేదు. తులం బంగారం ఊసెత్తడం లేదు. రుణమాఫీ కొందరికే అమలు, రైతుబంధు జాడలేదు. దివాళా తీశామని ప్రతి సమావేశంలో జాతీయగీతంలా దివాళా గీతం ఆలపిస్తున్నారు. గత ప్రభుత్వం కన్నా అద్భుత పథకాలు అమలుచేసి, అద్భుతమైన ప్రగతి సాధించి ఉంటే మళ్లీ గెలుస్తారని చెప్పుకోవడానికి అవకాశం ఉండేది. దివాళా తీశాం, ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నాం అని ఒకవైపు వాళ్లే చెప్తూ మళ్లీ వస్తాం అప్పుడు పదవులు ఇస్తాం అంటే ప్రజల మాట అటుంచి సొంత పార్టీ వాళ్లే నమ్మడం లేదు. ఏడాదికో సారి సీఎంలను మార్చడం వల్ల 83లో ఎన్టీఆర్ పాతుకుపోవడానికి అవకాశం ఇచ్చామని కాంగ్రెస్ భావించడం వల్ల ఆ తర్వాత సీఎంలను మార్చలేదు. వైఎస్ఆర్ మరణంతో మార్పు అనివార్యమైంది. మహా అయితే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉండవచ్చు కానీ, మరోసారి గెలిచే అవకాశాలున్నాయి అని పదవులు ఆశిస్తున్న వాళ్లే నమ్మడం లేదు.

# కెనడాలో లిబరల్స్‌కు పట్టం





అనుకున్నట్టే అయింది. సోమవారం కెనడాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లిబరల్ పార్టీ మరోసారి విజయకేతనం ఎగరేయబోతున్నదని ఫలితాల సరళి తెలియజెబుతోంది. 343 స్థానాలున్న పార్లమెంటులో ఆ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ వస్తుందా, లేక వేరే పార్టీల ఆసరా కావాల్సివస్తుందా అన్నది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది. గత మూడేళ్లుగా అధికార లిబరల్ పార్టీ అసంతృప్తిని మూట గట్టుకుంది. ఈసారి దాని ఓటమి ఖాయమని అన్ని సర్వేలూ జోస్యం చెప్పాయి. మొన్న జనవరిలో సైతం కన్సర్వేటివ్‌ల కన్నా లిబరల్స్ 20 పాయింట్లు వెనకబడివున్నారు. ఈ దశలో అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు కావటం, ఆయన మతిమాలిన ప్రకటనలు, ఎడాపెడా సుంకాల విధింపు లిబరల్ పార్టీకి వరంలా మారాయి. ఇతరేతర సమస్యలవీ మాయమై కెనడాను అమెరికా కబళిస్తుందన్న భయాందోళనలు ఆవహించి కన్సర్వేటివ్ పార్టీని కాదని జనం ఎప్పటిలా లిబరల్ పార్టీవైపే మొగ్గు చూపారు. ప్రధాని పదవి నుంచి జస్టిన్ ట్రూడో తప్పుకోవటం కూడా లిబరల్స్‌కు కలిసొచ్చింది. ఆయన స్థానంలో గత నెల మొదట్లో ప్రధానిగా వచ్చిన మార్క్ కార్నీ చకచకా చక్రం తిప్పారు. ట్రంప్‌తో సాన్నిహిత్యమున్న కన్సర్వేటివ్ పార్టీ వస్తే దేశాన్ని అమెరికా పాదాక్రాంతం చేయటం ఖాయమన్న ప్రచారం పనికొచ్చింది. కన్సర్వేటివ్ పార్టీ జాతకం తలకిందులైంది. ప్రపంచ సంపన్న రాజ్యాల్లో ఒకటిగా, అమెరికా సన్నిహిత మిత్ర దేశంగా, వాణిజ్య భాగస్వా మిగా దశాబ్దాలపాటు వెలుగులీనిన కెనడా కొన్నాళ్లుగా కష్టాల్లో కూరుకుపోయింది. అయిదేళ్ల నాడు విరుచుకుపడిన కోవిడ్ వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. జీవనవ్యయం అపారంగా పెరిగింది. నిరుద్యోగం తారస్థాయికి చేరింది. ఇళ్ల ధరలు ఆకాశాన్నంటాయి. నగరాల్లో అద్దెలు విపరీతంగా పెరగటంతో శివారు ప్రాంతాలకు జనం తరలిపోయారు. గృహ కొనుగోలుదారులు ఆ ఆలోచనను వాయిదా వేసుకున్నారు. ఇళ్లు లేని పౌరుల సంఖ్య పెరుగుతూ పోయింది. వీటన్నిటి పర్యవసానంగా పుట్టుకొచ్చిన సామాజిక అశాంతి మాదకద్రవ్యాల వాడకాన్ని ఊహించని స్థాయికి తీసుకెళ్లింది. దాంతోపాటే నేరాల సంఖ్య ఎక్కువైంది. నిజానికి ఇది కెనడాకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. సంపన్న దేశాలన్నీ ఈ మాదిరే సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కానీ కెనడా పౌరులు దీన్నంతటినీ లిబరల్ పార్టీ చేతగానితనంగా పరిగణించారు. గత మూడేళ్లుగా కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు పియర్ పొయ్‌లేవ్ దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం తమకే సాధ్యమని ప్రచారం చేశారు. ఆవరించిన ఈ సంక్షోభం బహుశా చాలా దేశాల మాదిరే కెనడాలో కూడా మిత వాదపక్షాన్ని అందలం ఎక్కించివుండేది. కానీ ట్రంప్ అధిక సుంకాలు విధించటం, కెనడాను 51వ రాష్ట్రంగా విలీనం చేసుకోవటం ఖాయమని తరచు చెప్పటం కన్సర్వేటివ్‌ల ఆశల్ని అడియాసలు చేసింది. పౌరుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. వారు గెలిస్తే అదే జరగొచ్చునన్న సంశయం బలపడింది. తమ సహజ వనరులు, ఆర్థిక సంపద దోచుకోవటానికి అమెరికా తహతహలాడు తున్నదని, దీన్ని నిలువరించగల పార్టీ లేకుంటే ట్రంప్ అన్నంతపనీ చేస్తారని వోటర్లు భావించారు. ఇళ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిచ్చి వాటి ధరలు దిగొచ్చేలా చేస్తామని రెండు ప్రధాన పక్షాలూ వాగ్దానం చేశాయి. కొత్త భవనాల నిర్మాణంపైవున్న ఆంక్షల్ని ఎత్తేస్తామని కన్సర్వేటివ్‌లు హామీ ఇస్తే... ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామని కార్నీ వాగ్దానం చేశారు. అమెరికా నిజ స్వరూపం తెలిసింది గనుక ఇకపై భద్రతకు ఆ దేశంపై ఆధారపడకుండా సొంతంగా సైన్యాన్ని రూపొందించుకోవాలని రెండు పార్టీలూ ప్రతిపాదించాయి. అధిక సుంకాల విషయంలో కూడా ఆ రెండు పక్షాలదీ ఒకే మాట. కెనడా ఎగుమతుల్లో 80 శాతం అమెరికాకే చేరతాయి. అధిక సుంకాలు విధిస్తే కెనడా తీవ్రంగా నష్టపోతుంది. తాము కూడా అధిక సుంకాల ప్రక్రియ మొదలెట్టామని,దాంతో ఆ దేశం గత్యంతరం లేక చర్చలకు దిగొచ్చిందని కార్నీ చెప్పారు. అయితే కన్సర్వేటివ్‌లు ఇంత బలంగా ట్రంప్‌పై విరుచుకుపడలేకపోయారు. ఇక అధిక వలసలపై కూడా ప్రజల్లో ఆగ్రహం వుంది. లిబరల్స్ ఏలుబడిలో వలసలు పెరిగాయని వారు నమ్మారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో కొత్తగా ఖనిజాలు, శిలాజ ఇంధనాల వెలికితీతను నిలిపేయటంవల్ల ఆ రంగాల్లో ఉపాధి అవకా శాలు అడుగంటాయని, తామొస్తే దీన్ని సరిదిద్దుతామని కన్సర్వేటివ్‌లు హామీ ఇచ్చారు. నిజానికి ఈ సమస్యలే అమెరికాలో మితవాద రిపబ్లికన్ పార్టీని అందలం ఎక్కించాయి. కానీ ట్రంప్ రాకతో ఆ సమస్యలన్నీ మరుగునపడి కెనడాలోని మితవాద పక్షాన్ని కోలుకోలేని దెబ్బతీశాయి. కార్నీ ఏలుబడిలో మనతో కెనడా సంబంధాలు మెరుగుపడతాయన్న అభిప్రాయం అందరిలో వుంది. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించే దారి దొరక్క, ఆ అసంతృప్తిని కప్పిపుచ్చుటానికి ట్రూడో భారత్‌తో కోరి వైరాన్ని తెచ్చుకున్నారు. తీరా జగ్‌మీత్ సింగ్ ఆధ్వర్యంలోని ఖలిస్తానీ అనుకూల న్యూడెమాక్రటిక్ పార్టీ(ఎన్‌డీపీ)కే ఈసారి దిక్కులేకుండా పోయింది. బలపడిన జాతీయ వాదం ఎన్‌డీపీని దెబ్బతీసింది. సిక్కువోటర్లు లిబరల్స్ వైపే మొగ్గారు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్‌గా, కెనడా సెంట్రల్ బ్యాంక్ చీఫ్‌గా కార్నీకి ఆర్థిక రంగంలో అపార అనుభవం వుంది. దేశ ఆర్థికవ్యవస్థకు నూతన జవసత్వాలు తెచ్చేందుకు ఆయన సహజవాయు నిక్షేపాల, ఖనిజాల వెలికి తీతకు ప్రాధాన్యమిస్తారని అంచనాలున్నాయి. మొత్తానికి ఇరుగుపొరుగు దేశాల్లో మితవాదులుంటే వారిలో ఒకరికి మాత్రమే గెలుపు దక్కుతుందని... ఒకచోట మితవాదుల దూకుడు మరొక దేశ మితవాదులకు ప్రాణాంతకమవుతుందని కెనడా ఫలితం నిరూపించింది.

## జొమాటో షేర్ పై బుల్లిష్ గా ఉన్న మోర్గాన్ స్టాన్లీ టార్గెట్ ప్రైజ్ ని భారీగా పెంచేసిన గ్లోబల్ బ్రోకరేజ్ కంపెనీ




లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఫుడ్ డెలివరీ సెక్టార్ స్టాక్ అయిన జొమాటో లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ గ్లోబల్ స్టాక్ బ్రోకరేజ్ కంపెనీ అయిన మోర్గాన్ స్టాన్లీ ప్రకటించింది. ప్రముఖ గ్లోబల్ స్టాక్ బ్రోకరేజ్ కంపెనీ అయిన మోర్గాన్ స్టాన్లీ, లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఫుడ్ డెలివరీ సెక్టార్ స్టాక్ అయిన జొమాటో లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రకటించింది. దీనిలో భాగంగా జొమాటో లిమిటెడ్ షేరుకి రూ. 355 టార్గెట్ ప్రైజ్ ని ఇస్తున్నట్లు మోర్గాన్ స్టాన్లీ పెట్టుబడిదారులకు సూచించింది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ఒకవేళ ప్రస్తుత ధర వద్ద జొమాటో లిమిటెడ్ షేరుని కొనుగోలు చేసినట్లయితే, సుమారు 31 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. అలాగే రానున్న 3 నుంచి 4 సంవత్సరాలలో ఈ కంపెనీ షేర్ రెట్టింపు అయ్యే అవకాశం ఉందని కూడా బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. మరొకవైపు ఈ షేరు గత ఏడాది కాలంలో సుమారు 121 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. కంపెనీ డీప్ బ్యాలన్స్ షీట్, భారతదేశ రిటైల్ మార్కెట్ లో క్విక్ కామర్స్ లో కంపెనీ వాటా, అలాగే ఫుడ్ డెలివరీలో మెజారిటీ వాటాని కలిగి ఉండడం కంపెనీకి కలిసి వచ్చే అంశాలని దీని కారణంగానే జొమాటో షేర్ పై తాము బుల్లిష్ గా ఉన్నామని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. కంపెనీ స్టాక్ అవుట్ లుక్ విషయానికి వస్తే, చివరి ట్రేడింగ్ సెషన్ లో జొమాటో లిమిటెడ్ షేరు ధర సుమారు 4.3 శాతం లాభపడి రూ. 269.71 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 298.25 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 112.50 గా ఉంది. గత వారం రోజులలో ఈ షేరు సుమారు 9 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజులల్లో ఈ షేరు సుమారు 1 శాతం నష్టాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 38 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో ఈ షేరు సుమారు 121 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాల కాలంలో సుమారు 114 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 2,35,000 కోట్లుగా ఉంది. కంపెనీ ప్రొఫైల్ ని ఒకసారి పరిశీలిస్తే, జొమాటో లిమిటెడ్ అనేది దేశంలో ప్రముఖ మల్టీనేషనల్ రెస్టారెంట్ అగ్రిగేటర్, అలాగే ఫుడ్ డెలివరీ కంపెనీగా ఉంది. ఈ కంపెనీ ప్రస్తుతం దేశంలోని 1000 కంటే ఎక్కువ నగరాలు, పట్టణాలలోని రెస్టారెంట్స్ తో భాగస్వామ్యం కుదుర్చుకొని ఫుడ్ డెలివరీ సర్వీసులను అందిస్తుంది. నవరత్న హోదా కలిగిన పీఎస్యూ స్టాక్ ని కొనుగోలు చేయాలని సూచించిన బ్రోకరేజ్.. దీని టార్గెట్ ప్రైజ్ ఎంతంటే.. త్వరలో 31 శాతం జంప్ చేసే ఛాన్స్ ఉన్న మహారత్న హోదా కలిగిన మల్టీబ్యాగర్ పీఎస్యూ స్టాక్.. మోతీలాల్ ఓస్వాల్ ఎంత టార్గెట్ ప్రైజ్ ఇచ్చిందంటే.. రానున్న రోజుల్లో ఏకంగా 91 శాతం పెరిగే ఛాన్స్ ఉన్న టెలికాం స్టాక్.. ఈ స్టాక్ ఏంటి? దీని టార్గెట్ ప్రైజ్ ఎంత? ఇక ఈ కంపెనీని 2008 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఇక ఈ కంపెనీ గుర్గావ్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. జూన్ 2024 నాటికి ఈ కంపెనీలో మొత్తం 3988 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.


## ట్రేడింగ్ కోసం మూడు లార్జ్ క్యాప్ స్టాక్స్ రికమండ్ చేసిన సుమీత్ బగాడియా టార్గెట్ ధరలు, స్టాప్ లాస్ వివరాలు ఇవే









స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ కి చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయిన సుమీత్ బగాడియా, లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన 3 స్టాక్స్ కి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ 3 స్టాక్స్ జాబితాలో మొదటిది ఆటో సెక్టార్ కి చెందిన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ కాగా, రెండవది స్టీల్ సెక్టార్ కి చెందిన జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్, ఇక మూడవది హాస్పిటాలిటీ సెక్టార్ కి చెందిన ఇండియన్ హోటల్స్ లిమిటెడ్ ఉన్నాయి. ఇక సోమవారం ట్రేడింగ్ లో ఈ 3 లార్జ్ క్యాప్ స్టాక్స్ మంచి లాభాలను అందించే అవకాశం ఉందని సుమీత్ బగాడియా పెట్టుబడిదారులకు సూచించడం జరిగింది.

**మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ :** లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 3000 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 2700 స్టాప్ లాస్ ను కూడా సుమీత్ బగాడియా అందించడం జరిగింది. చివరి ట్రేడింగ్ సెషన్ లో మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ షేరు ధర 0.69 శాతం లాభపడి రూ. 2818.25 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 3222.10 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 1533.55 గా ఉంది. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ సుమారు 78 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 3,37,000 కోట్లుగా ఉంది.

**జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ :** లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 950 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 855 స్టాప్ లాస్ ను కూడా సుమీత్ బగాడియా అందించడం జరిగింది. చివరి ట్రేడింగ్ సెషన్ లో జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ షేరు ధర 2.08 శాతం లాభపడి రూ. 876.55 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 1097 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 642.50 గా ఉంది. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ సుమారు 35 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 88,690 కోట్లుగా ఉంది.

**ఇండియన్ హోటల్స్ లిమిటెడ్ :** లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఇండియన్ హోటల్స్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 799 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 715 స్టాప్ లాస్ ను కూడా సుమీత్ బగాడియా అందించడం జరిగింది. చివరి ట్రేడింగ్ సెషన్ లో ఇండియన్ హోటల్స్ లిమిటెడ్ షేరు ధర 3.62 శాతం లాభపడి రూ. 740 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 748.40 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 409 గా ఉంది. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ సుమారు 80 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 1,06,000 కోట్లుగా ఉంది.

## వచ్చే వారం 15 శాతం వరకు పెరిగే ఛాన్స్ ఉన్న లార్జ్ క్యాప్ స్టాక్ దీనికి అనలిస్ట్ ఎంత టార్గెట్ ప్రైజ్ ఇచ్చారంటే?



ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఐసీఐసీఐ డైరెక్ట్ కి చెందిన స్టాక్ అనలిస్ట్ అయిన దర్మేశ్ షా, వచ్చే వారం ట్రేడింగ్ లో మంచి లాభాలను అందించే అవకాశం ఉన్న లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంజనీరింగ్ సెక్టార్ స్టాక్ అయిన ఎల్%ఓటీ లిమిటెడ్ (%గాఖీఐంఆ ఓ ఐఊఖీఖీ ూఉఅఐఅ%) స్టాక్ ని స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల కోసం రికమండ్ చేయడం జరిగింది. ఇక ఈ స్టాక్ కి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు టార్గెట్ ప్రైజ్, స్టాప్ లాస్ ని కూడా అనలిస్ట్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు అందించడం జరిగింది. మరొకవైపు ఈ స్టాక్ గత ఏడాది కాలంలో కేవలం 14 శాతం లాభాన్ని మాత్రమే తమ షేర్ హోల్డర్స్ కి అందించడం జరిగింది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి

**టార్గెట్ ప్రైజ్..**

ఎల్&టీ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 4060 టార్గెట్ ప్రైజ్ ని ఇస్తున్నట్లు దర్మేశ్ షా ప్రకటించారు. అలాగే ఈ స్టాక్ కి రూ. 3340 స్టాప్ లాస్ ని కూడా అనలిస్ట్ అందించడం జరిగింది. అదేవిధంగా ఈ స్టాక్ ని రూ. 3530 నుంచి రూ. 3630 ధర మధ్య కొనుగోలు చేయాలని కూడా అనలిస్ట్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు సూచించడం జరిగింది. ఒకవేళ ప్రస్తుత ధర వద్ద ఈ కంపెనీ షేరును కొనుగోలు చేసినట్లయితే, సుమారు 15 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని స్టాక్ అనలిస్ట్ తెలిపారు. షేర్ అవుట్ లుక్ విషయానికి వస్తే, చివరి ట్రేడింగ్ సెషన్ లో ఎల్%ఓటీ లిమిటెడ్ షేరు ధర సుమారు 0.36 శాతం నష్టపోయి రూ. 3535 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 3919.90 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 3031.05 గా ఉంది. గత వారం రోజులలో ఈ షేరు సుమారు 3 శాతం నష్టాన్ని, అలాగే గత నెల రోజులల్లో ఈ షేరు సుమారు 1 శాతం నష్టాన్ని, అదేవిధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 2 శాతం లాభాన్ని, ఇక గత ఏడాది కాలంలో ఈ షేరు సుమారు 14 శాతం లాభాన్ని, అదే గత ఐదు సంవత్సరాల కాలంలో ఈ షేరు 157 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 4,85,000 కోట్లుగా ఉంది. సోమవారం ట్రేడింగ్ లో మంచి లాభాల కోసం చూసే ఇన్వెస్టర్లకు గుడ్ న్యూస్.. ఈ స్టాక్స్ పై ఒక లుక్కేయండి. కొన్ని రోజుల్లోనే టార్గెట్ ప్రైజ్ ని రీచ్ అయ్యే ఛాన్స్ ఉన్న 2 బెస్ట్ మిడ్ క్యాప్ స్టాక్స్.. వీటి టార్గెట్ ప్రైజ్, స్టాప్ లాస్ ఎంతంటే. సోమవారం ట్రేడింగ్ లో దుమ్ము లేపడానికి సిద్ధంగా ఉన్న 2 ఇంట్రాడే స్టాక్స్.. లిస్ట్ లో ఒకటి టాటా గ్రూప్ స్టాక్. ఈ కంపెనీ ప్రొఫైల్ ని ఒకసారి పరిశీలిస్తే, ఎల్%ఓటీ లిమిటెడ్ అనేది ఇండస్ట్రియల్ టెక్నాలజీ, హెవీ ఇంజనీరింగ్, ఇంజనీరింగ్, కన్స్ట్రక్షన్, మ్యానిఫ్యాక్చరింగ్, పవర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,మిలటరీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి విభిన్న సెక్టార్ల లో వ్యాపార కార్యకలాపాలను నిర్వహించే కంపెనీ. ఇక ఈ కంపెనీని ఫిబ్రవరి 07, 1946 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీ ముంబై కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. జూన్ 2024 చివరి నాటికి ఈ కంపెనీలో మొత్తం 54,303 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

## డబుల్ బొనాంజా 1 షేర్ కి ఉచితంగా మరొక షేర్ తో పాటు 50 శాతం డివిడెండ్ కూడా












స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన మెటల్ సెక్టార్ స్టాక్ అయిన సూర్య రోషిణి లిమిటెడ్ కి చెందిన బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఇటీవల సమావేశమై తమ వాటాదారులకు 1:1 రేషియోలో బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలపడం జరిగింది. దీని అర్థం కంపెనీకి చెందిన ఒక షేర్ ని తమ డీమ్యాట్ అకౌంట్ లో కలిగిన వాటాదారులు అదనంగా మరొక షేరుని బోనస్ గా పొందనున్నారు. అలాగే సెప్టెంబర్ తో ముగిసిన రెండవ త్రైమాసికానికి గాను ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 2.5 మధ్యంతర డివిడెండ్ ని కూడా కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలపడం జరిగింది. అయితే తాజాగా ఈ బోనస్ షేర్ల జారీ, డివిడెండ్ కి సంబంధించిన రికార్డు తేదీని నవంబర్ 29, 2024 గా కంపెనీ ప్రకటించడం జరిగింది. ఈ కంపెనీ షేర్ గత ఏడాది కాలంలో 16 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది.

**బోనస్ షేర్స్ :** కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, 1:1 రేషియోలో బోనస్ షేర్లను జారీ చేయడానికి కంపెనీ బోర్డు సిఫార్స్ చేసిందని, దీని అర్థం రికార్డు తేదీ నాటికి ఎవరైతే రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన ఒక ఈక్విటీ షేర్ ను తమ డీమ్యాట్ అకౌంట్ లో కలిగి ఉంటారో, అలాంటి వారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన మరొక బోనస్ ఈక్విటీ షేర్ ను జారీ చేయడానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని, ఇక తాజాగా ఈ బోనస్ షేర్ల జారీకి సంబంధించిన అర్హులైన వాటాదారులను నిర్ణయించడానికి నవంబర్ 29, 2024 ని రికార్డు తేదీగా నిర్ణయించినట్లు కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా తెలిపింది.

**డివిడెండ్ :** కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, సెబీ రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 42 లోని నిబంధనలకు అనుగుణంగా, ఇటీవల జరిగిన కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో 2025 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తో ముగిసిన రెండవ త్రైమాసికానికి గాను రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 2.5 మధ్యంతర డివిడెండ్ ని కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫార్స్ చేసింది. ఇక తాజాగా జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఈ డివిడెండ్ కు సంబంధించి సెప్టెంబర్ 29, 2024 ని రికార్డు తేదీగా నిర్ణయించడం జరిగింది.

**టార్గెట్ ప్రైజ్ :** మరొకవైపు ఈ కంపెనీ షేరుకు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ని ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ కంపెనీ కన్సెన్సస్ పెట్టుబడిదారులకు సూచించడం జరిగింది. సూర్య రోషిణి లిమిటెడ్ షేరుకి రూ. 661 టార్గెట్ ప్రైజ్ ని ఇస్తున్నట్లు బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది. ఒకవేళ ప్రస్తుత ధర వద్ద ఈ షేరును కొనుగోలు చేస్తే సుమారు 7 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని బ్రోకరేజ్ కంపెనీ తెలిపింది.

**స్టాక్ అవుట్ లుక్ :** ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో సూర్య రోషిణి లిమిటెడ్ షేరు ధర సుమారు 11 శాతం నష్టపోయి రూ. 582.15 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 841.65 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 467.55 గా ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 16 శాతం నష్టాన్ని, అలాగే గత నెల రోజుల్లో ఈ షేరు సుమారు 13 శాతం నష్టాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 1 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో ఈ షేరు సుమారు 16 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాల కాలంలో 603 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 6640 కోట్లుగా ఉంది.

## శాంతించిన బంగారం ధరలు ఈరోజు ఏపీ, తెలంగాణలలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



17 నవంబర్ 2024 తేదీ నాడు ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలో 22, 24 క్యారెట్ల బంగారంతో పాటు వెండి ధరల వివరాలను మీకోసం కింద తెలియ చేయడం జరిగింది. ఈరోజు (17-11-2024) హైదరాబాద్ లో ఒక గ్రాము 22 క్యారెట్ల బంగారం ధర రూ. 6935 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 55,480 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 69,350 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలో ఎలాంటి మార్పు లేదు. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7565 గాను, 8 గ్రాముల ధర రూ. 60,520 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 75,650 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరలో ఎలాంటి మార్పు లేదు. అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర రూ. 99 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 792 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 990 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, ఒక గ్రాము 22 క్యారెట్ల బంగారం ధర రూ. 6935 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 55,480 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 69,350 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలో ఎలాంటి మార్పు లేదు. సంబంధిత వార్తలు వరుసగా 6వ రోజు కూడా భారీగా పతనం అయిన బంగారం, వెండి ధరలు.. ఈరోజు ఏకంగా రూ. 1100 తగ్గిన బంగారం ధర.. గోల్డ్ లవర్స్ కి గుడ్ న్యూస్.. స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు..ఈరోజు తులం బంగారం రేటు ఎలా ఉందంటే.. శాంతించిన బంగారం, వెండి ధరలు.. ఈరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధర ఎంత ఉందంటే.. ఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7565 గాను, 8 గ్రాముల ధర రూ. 60,520 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 75,650 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరలో ఎలాంటి మార్పు లేదు. అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర రూ. 99 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 792 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 990 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు.

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..!



షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. / ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది. జాక్ సినిమా హిట్ పడితే అమ్మడి కెరీర్ కు కాస్త బూస్టింగ్ వస్తుంది. ఐతే సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో హంగామా చేస్తుంది వైష్ణవి చైతన్య. సో అందుకే ఆమె ఫోటో షూట్స్ కి స్పెషల్ క్రేజ్ ఏర్పడుతుంది. అంతేకాదు తన టీం కూడా వైష్ణవిని సోషల్ మీడియాలో బాగా బూస్ట్ చేస్తుంది. తప్పకుండా వైష్ణవికి ఇదంతా కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు. జాక్ సినిమా రిజల్ట్ ఏదైనా సరే వైష్ణవి తన ఫోటో షూట్స్ తో ప్రత్యేకమైన క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. అందుకే ఆమె ఇలా ఫోటోస్ షేర్ చేయగానే అలా వైరల్ అవుతున్నాయి. తెలుగు అమ్మాయికి ఇక్కడ మంచి అవకాశాలు వస్తే మరికొంతమంది సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది. అందుకే





# బాహుబలి స్కెచ్.. ఆర్.ఆర్.ఆర్ ఎగ్జిక్యూషన్..!




రాజమౌళి సినిమా సెట్స్ మీద ఉంది అంటే బ్నయట ఎన్ని ఊహాగానాలు జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన సినిమా మొదలు పెడుతున్నారు అనే న్యూసే సెన్సేషన్ అవుతుంది. ఇక సినిమా గురించి ప్రతి క్లూ ఫ్యాన్స్ కి పిచ్చెక్కించేలా చేస్తుంది. ప్రస్తుతం రాజమౌళి సూపర్ స్టార్ మహేష్ తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమాగా రాబోతున్న ఈ సినిమాలో ప్రియాంక చోప్రా, పృధ్విరాజ్ సుకుమారన్ నటిస్తున్నారని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మొన్నటిదాకా ఒడిశాలో జరిగింది. ఈమధ్యనే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా షూట్ చేసినట్టు తెలుస్తుంది. త్వరలో ఫారిన్ షూటింగ్ కి రెడీ అవుతున్న ఈ మూవీ నుంచి క్రేజీ అప్డేట్ ఒకటి ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. రాజమౌళి మహేష్ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా ఫారెస్ట్ అడ్వెంచర్ బ్యాక్ డ్రాప్ తో మైథాలజీ టచ్ కూడా ఉంటుందని టాక్. శ్రీ దుర్గ ఆర్ట్స్ బ్యానర్ లో 1000 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమా చేస్తున్నారు. ఐతే బాహుబలి తరహాలో మహేష్ సినిమా కూడా రెండు భాగాలు చేసేలా జక్కన్న ప్లానింగ్ ఉందని అంతకుముందు వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు సడెన్ గా మహేష్ సినిమా రెండు భాగాలు కాదు ఒక భాగానికే ఫిక్స్ అవుతున్నారని తెలుస్తుంది. బాహుబలి స్కెచ్ తోనే ఎస్.ఎస్.ఎం.బి 29 తెరకెక్కిస్తున్నారని తెలుస్తుండగా స్కెచ్ బాహుబలి రేంజ్ లోనే ఉన్నా ఎగ్జిక్యూషన్ మాత్రం ఆర్.ఆర్.ఆర్ తరహాలో ఉంటుందని టాక్. అంటే సినిమా రెండు భాగాలు కాదు కాస్త లెంగ్త్ ఎక్కువ ఉన్నా ఒక భాగంగానే సినిమా పూర్తి చేస్తారని టాక్. అంతేకాదు సినిమా విషయంలో రాజమౌళి చాలా పెద్ద ప్లానింగ్ తోనే ఉన్నారని తెలుస్తుంది. సినిమాలో వి.ఎఫ్.ఎక్స్ వర్క్ కూడా ఎక్కువే ఉండేలా ఉన్నట్టు తెలుస్తుంది. 2027 లో సినిమా రిలీజ్ చేసేలా జక్కన్న ప్లాన్ చేస్తున్నాడు. ఐతే మహేష్ కూడా రాజమౌళి సినిమాకు పూర్తి డేట్స్ ఇచ్చాడు. ఈ సినిమాలో తన లుక్, స్టైల్ అన్నీ కూడా కొత్తగా ఉంటాయని తెలుస్తుంది. మరి రాజమౌళి మహేష్ ఎలాంటి సినిమాతో వస్తారో కానీ ఈ మూవీపై రోజు రోజుకి పెరిగిపోతున్న అంచనాలు చూస్తే బాబోయ్ అనిపించేస్తుంది. 1000 కోట్ల బొమ్మ అది కూడా రాజమౌళి నుంచి మన సూపర్ స్టార్ మహేష్ హీరోగా కాబట్టి కచ్చితంగా సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది అన్నది చెప్పడంలో సందేహం లేదు. త్వరలోనే చిత్రయూనిట్ తో ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసేలా జక్కన్న ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది.




# 'ఎల్లమ్మ' కోసం వేణు బలగం ఫార్ములా

కమెడియన్‌గా మంచి పేరు తెచ్చుకున్నా ఆశించిన స్థాయిలో కమెడియన్‌గా గుర్తింపుని, సరైన అవకాశాల్ని వేణు దక్కించుకోలేకపోయాడు. అయితే నటుడిగా కన్నా -బలగం- సినిమాతో దర్శకుడిగా విశేషమైన గుర్తింపుతో పాటు ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసల్ని సొంతం చేసుకుని ప్రత్యేకతను చాటుకున్నాడు. ప్రియదర్శి, కావ్య కల్యాణ్‌రామ్, మురళీధర్‌గౌడ్ మినహా అంతా కొత్త వాళ్లతో వేణు తెరకెక్కించిన ఈ సినిమా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. వందకు పైగా ఇంటర్నేషనల్ అవార్డుల్ని దక్కించుకున్న ఈ సినిమాతో దర్శకుడిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన - బలగం - వేణు ఈ మూవీ తరువాత మళ్లీ ఎలాంటి కథతో వస్తాడా? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ వేణు అందరిని సర్‌ప్రైజ్ చేస్తూ మరోసారి మట్టికథతో ఎల్లమ్మ - సినిమాని ప్రకటించడం తెలిసిందే. ముందు ఈ ప్రాజెక్ట్‌ని నేచురల్ స్టార్ నానితో చేయాలని ప్లాన్ చేశాడు. చర్చలు కూడా జరిగాయి. కానీ ఫైనల్‌గా ఈ ప్రాజెక్ట్ నుంచి నాని తప్పుకోవడంతో ఆ స్థానంలో నితిన్‌ని ఫైనల్ చేశారు. దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మించడానికి రెడీ అవుతున్న ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు వేణు మళ్లీ -బలగం- ఫార్ములానే ఫాలోఅవుతున్నట్టుగా తెలుస్తోంది. -బలగం- సినిమా కోసం రంగస్థల కళాకారుల్ని తెరపైకి తీసుకొచ్చి శభాష్ అనిపించుకున్న వేణు -ఎల్లమ్మ - సినిమా కోసం కూడా ఇదే పంథాని అనుసరిస్తున్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం బలగం వేణు రంగస్థల కళాకారుల కోసం వేట మొదలుపెట్టినట్టుగా తెలిసిది. ఇప్పటికే తెలంగాణలోని పల్లెల్లో, నగరాల్లో పర్యటిస్తున్న వేణు సిరిసిల్ల,సి నిజామాబాద్‌లలోనూ పర్యటించాడట. ఇప్పటికే పలువురు రంగస్థల కళాకారుల్ని ఎంపిక చేసినట్టుగా తెలిసింది. వీరిని ప్రత్యేకంగా స్టేజ్ డ్రామాలు, వారి నటనను పరిశీలించాకే వేణు ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. రంగస్థల కళాకారులని తీసుకుని -బలగం-తో మ్యాజిక్ చేసిన వేణు మళ్లీ అదే ఫార్ములాతో -ఎల్లమ్మ - తోనూ అదే మ్యాజిక్‌ని రిపీట్ చేస్తాడా? అన్నది వేచి చూడాల్సిందే.



# శ్రీవిష్ణు సింగిల్.. కలర్ఫుల్ మెలోడిగా 'శిల్పి ఎవరో' 'సింగిల్'

టాలీవుడ్ ఇండస్ట్రీలో డిఫరెంట్ కంటెంట్ సినిమాలతో ప్రయోగాలు చేసే అతికొద్ది మంది హీరోలలో శ్రీవిష్ణు ఒకరు. ఇప్పుడు మరోసారి ప్రేమ కథలో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడు. 'చసింగిల్' అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా ఓ డిఫరెంట్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఉండనుందని తెలుస్తోంది. ప్రేమకు దూరంగా ఉండమంటూ చెప్పే వ్యక్తి చివరికి ప్రేమలో పడతాడా..? అనే ఆసక్తికరమైన కథతో తెరకెక్కుతోంది ఈ సినిమా. కార్తిక్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కథానాయికలుగా కేతికా శర్మ, ఇవానా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరీలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




ఇప్పటికే పోస్టర్లతో అందర్నీ ఆకట్టుకున్న ఈ సినిమా నుంచి తాజాగా 'శిల్పి ఎవరో' అనే లిరికల్ మెలోడీ పాట విడుదలైంది. విశాల్ చంద్రశేఖర్ అందించిన ఈ మెలోడీగా హార్ట్ ను టచ్ చేసేలా ఉంది. యాజిన్ నజీర్ ఆలపించిన ఈ పాటకు శ్రీమణి సాహిత్యం అందించారు. వయలిన్ వాయిద్యం ప్రధానంగా వినిపించే ఈ పాట ఓ శాంతమైన ప్రేమ స్పర్శను కలిగిస్తుంది. పాటలో వినిపించే సంగీతం, మాటలు ప్రేమలో కొత్త హాయిని తీసుకొస్తున్నాయి. శ్రీ విష్ణు పాటలో తన నటనతో, చూపులోనూ కనిపించే నిజమైన ప్రేమతో ఆకట్టుకుంటున్నాడు. కథానాయికలతో అతని కెమిస్ట్రీ చక్కగా వర్కౌట్ అయ్యింది. కేతికా శర్మ, ఇవానా ఇద్దరూ కలర్‌ఫుల్ వేషధారణతో పాటకు అందాన్ని తక్కువేంటి.. పెంచేశారు. స్టెప్స్, లోకేషన్లు, లైటింగ్ అన్నీ ఈ మెలోడీకి ఒక మంచి ఫీల్ ను తీసుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ పాటను నెట్‌లో చూసినవారు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ తనదైన మ్యూజిక్ టచ్‌ను చూపించాడనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. పాటకు వచ్చిన రెస్పాసినిమా మీద ఉన్న అంచనాలు మరింత పెరిగేలా న్స్ చూస్తుంటే, కనిపిస్తున్నాయి. మొత్తానికి 'శిల్పి ఎవరో' పాట 'సింగిల్' సినిమాకు సరైన లాంచ్‌గా నిలిచింది. మెలోడీ ప్రేమికుల మనసులు దోచే ఈ పాట... కథలోని ఎమోషన్‌ను ఎలివేట్ చేయగలదనే నమ్మకం మేకర్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. మే 9న సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఈ పాట మరింత హైప్‌ను తీసుకొస్తోంది. మరి ఈ పాట ఆకట్టుకున్నట్లే సినిమా కూడా ఆ స్థాయిలో అలరించగలు గుతుందేమో చూడాలి.

# మల్టీస్టారర్ స్పోర్ట్స్ డ్రామా వచ్చేసింది చూశారా..!



భాష ఏదైనా మల్టీ స్టారర్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. స్క్రీన్ పై ఒక్క హీరోను లేదా హీరోయిన్‌ను చూస్తేనే ప్రేక్షకులు కేరింతలు కొడతారు. అలాంటిది ఇద్దరు పెద్ద హీరోలు ఒకే సినిమాలో కనిపిస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు అనడంలో సందేహం లేదు. అందుకే అన్ని భాషల్లోనూ మల్టీ స్టారర్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. హీరోల స్టార్‌డం, క్రేజ్‌ను బట్టి ఆయా మల్టీస్టారర్ సినిమాల క్రేజ్ పెరుగుతూ ఉంటుంది. తాజాగా తమిళ్‌లో సీనియర్ స్టార్ హీరోలు మాధవన్, సిద్దార్థ్‌లు కలిసి నటించిన 'టెస్ట్' పై అందరి దృష్టి ఉంది. ఈ సినిమాలో హీరోయిన్స్‌గా నయనతార, మీరా జాస్మిన్ నటించడం విశేషం. ఈ అరుదైన కలయికలో రూపొందిన 'టెస్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ఎస్ శశికాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ స్పోర్ట్స్ డ్రామాపై మొదటి నుంచి తమిళ ప్రేక్షకుల్లో అంచనాలు, ఆసక్తి నెలకొంది. సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేయాలని భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల సాధ్యం కాలేదు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసి నేరుగా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ ఈ భారీ మల్టీస్టారర్ స్పోర్ట్స్ డ్రామాను స్ట్రీమింగ్ చేసింది. సినిమాలో క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలు క్రికెట్ అభిమానులను అలరిస్తాయని రివ్యూలు వస్తున్నాయి. నయనతార నటించిన సినిమా కావడంతో ఆమె ఫ్యాన్స్ సైతం ఓటీటీ ముందు క్యూ కట్టారు. చెన్నైలో జరిగిన ఒక ఇంటర్నేషనల్ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ ముగ్గురు జీవితాలను ఎలాంటి మలుపులు తిప్పింది, ఆ ఆటకి ఆ ముగ్గురికి సంబంధం ఏంటి అనే విషయాలను ఆసక్తికర స్క్రీన్‌ప్లేతో దర్శకుడు శశికాంత్ నడిపిన తీరు బాగుందని కొందరు కామెంట్ చేస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ దక్కించుకున్న నయనతార ఈ సినిమాలో నటించడంతో పాటు మాధవన్, సిద్దార్థ్ వంటి ఒకప్పటి స్టార్స్ నటించడంతో టెస్ట్ సినిమా స్థాయి అమాంతం పెరిగింది. ఈ సినిమా డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ అంటూ ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూశారు. వైనాట్ స్టూడియోస్ బ్యానర్‌పై చక్రవర్తి రామచంద్ర, శశికాంత్ నిర్మించిన ఈ సినిమాలో నాజర్, కాళి వెంకట్, వినయ్ వర్మలు కీలక పాత్రలో నటించారు. శక్తి శ్రీ గోపాలన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించాడు. నయనతార గతంలో నటించిన కొన్ని సినిమాలు కూడా థియేట్రికల్ రిలీజ్ ను స్కిప్ చేసుకుని డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ అయిన విషయం తెల్సిందే. ఆ సినిమాలకు మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ఈ సినిమాకు సెంటిమెంట్ వర్కౌట్ అయి మంచి స్పందన వస్తుందని అంతా భావించారు. తమిళ్‌తో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ చేస్తోంది. మరి ఈ మల్టీస్టారర్ స్పోర్ట్స్ డ్రామాను నెట్‌ఫ్లిక్స్‌లో మీరు చూశారా? లేదా చూడబోతున్నారా?

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332